




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


**గద్దెలు మార్చకుండానే ఆధునికీకరణ**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల గద్దెల మార్పు ..




ఆదివారం 20 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 114 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


### ప్రభుత్వానికి అందిన కుల గణన

# సర్వే నివేదిక..



**హైదరాబాద్,జూలై19:**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే %- 2024 (రాజుజుజుజూజూ%) పై ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ తమ అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సర్వే పూర్తి శాస్త్రీయంగా, విశ్వసనీయంగా కొనసాగించబడిందని కమిటీ అభిప్రాయపడింది. దేశానికి రోల్ మోడల్ గా నిలిచే సర్వేగా ఇది చారిత్రాత్మకంగా నిలుస్తుందని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.

ముఖ్యమంత్రి చేతికి 300 పేజీల నివేదిక

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీహెచ్ఆర్డీ) లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణుల కమిటీ సభ్యులు 300 పేజీల నివేదికను అందజేసింది.

మంత్రివర్గంలో చర్చించి తదుపరి నిర్ణయాలు..

నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని సూచనలను మంత్రివర్గంలో చర్చించి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయానికి ఈ సర్వే దోహదం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పట్టణ, గ్రామీణ వ్యత్యాసాలు, వాటి కారణాలను విశ్లేషించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

# హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సిఎం రేవంత్ తదితరుల హాజరు



**హైదరాబాద్,జూలై19:**
తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా

## 2026 నాటికి కాజీపేటలో

# రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

### 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి



హనుమకొండ,జూలై19: ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో

## నగరంలోని కాలుష్యకారక

# పరిశ్రమల తరలింపు

### ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి



హైదరాబాద్,జూలై19
:ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ- సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు


# సిట్ నోటీసులు

హైదరాబాద్,జూలై19:
ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6



# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

### రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు



**హైదరాబాద్,జూలై19**
: హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం,

# ప్రభుత్వానికి అందిన కుల గణన సర్వే నివేదిక..

అందేలా చూడాలని సూచించారు.అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని కమిటీని కోరారు.
ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావుతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నిపుణుల కమిటీ సభ్యులు
వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

సర్వే ఫలితాలు %-% రాష్ట్రంలో జనాభా కుల రీతిగా
జనాభా కుల వర్గాల విభజన

ఎస్సీలు: 61,91,294 (17.42%)
ఎస్టీలు: 37,08,408 (10.43%)
బీసీలు: 2,00,37,668 (56.36%)
ఇతరులు: 56,13,389 (15.89%)
సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. వీటిలో 1,12,36,849 (97.10%) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది వివరాలు నమోదు చేసుకున్నారు.

కమిటీ నివేదిక సిఫారసులు అమలులోకి వస్తే సామాజిక న్యాయం మరింత బలపడుతుందని, వెనుకబడిన వర్గాల సాధికారతకు తోడ్పడుతుందని సమీకృతంగా కమిటీ అభిప్రాయపడింది.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం
కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం పక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు.
సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే -టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఈఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.

**భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి**
**హైదరాబాద్ వాసులకు మంత్ర పొన్నం సూచన**

హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల
దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**చురుకుగా నైరుతి రుతుపవనాలు**

: నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు- తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువనున్నట్లు- తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్ఎంసీ.. డీఆర్ఎఫ్ తో పాటు- సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

# మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అ÷-యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్తాయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత
అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు

# సిట్ నోటీసులు

గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు- తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు- సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

# హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్
హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## గద్దెలు మార్చకుండానే ఆధునికీకరణ

ములుగు, జూలై 1: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల గద్దెల మార్పు లేకుండానే ఆలయ పరిసరాల ఆధునికీకరణ పనులు చేపడతామని మంత్రి సీతక్క తెలిపారు. పూజారుల కోరిక మేరకు ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, జాతరకు వచ్చే భక్తుల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆధునికతతో పాటు ఆదివాసి సంప్రదాయాలను గౌరవించేలా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. అన్ని మార్గాల్లో ఆదివాసీ పోరాట యోధుల విగ్రహాలను ప్రతిష్ఠిస్తామన్నారు.

# అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

### ఢిల్లీలో వెలుగుచూసిన మరో ఘటన

న్యూఢిల్లీ,జూలై19: ఇష్టంలేని పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు, అత్తింటిలో వేధింపులు వంటి కారణాలతో భార్యలు భర్తలను అడ్డు తొలిగించుకుంటున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా దిల్లీలో ఇలాంటి హత్యే ఒకటి జరిగింది. మృతుడి కజిన్‌తో కలిసి నిందితురాలు ఈ దారుణానికి ఒడిగట్టింది. దిల్లీకి చెందిన సుస్మిత జులై 13న తన భర్త కరణ్‌దేవ్(36)కు కరెంట్ షాక్ తగిలిందని ఆసుపత్రికి తీసుకొచ్చింది. అతడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు- ధ్రువీకరించారు. ఆమె చెప్పినట్టు-గా దీన్ని ఓ ప్రమాదమని నమ్మిన కరణ్ కుటు-ంబసభ్యులు పోస్టుమార్టం అవసరం లేదని చెప్పారు. కానీ, ఈ కేసులో సుస్మిత, మృతుడి బంధువు రాహుల్ తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. అటు- కరణ్ సోదరుడికి కూడా అనుమానం వచ్చి సుస్మిత ఇన్‌స్టా చాటింగ్‌ను పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్‌తో మర్డర్ ఎ÷-లాన్ గురించి చర్చించినట్లు- గుర్తించిన అతడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో సుస్మిత, రాహుల్ మధ్య సంబంధం బయటపడటంతో పాటు- కరణ్‌ది సహజమరణం కాదని, హత్య అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. కరణ్ అడ్డు తొలగించుకునేందుకు తొలుత నిందితులు భోజనంలో నిద్ర మాత్రలు ఇచ్చారు. తర్వాత అతడు
స్పృహ కోల్పోయే వరకు ఎదురుచూశారు. మోతాదుకు మించి నిద్ర మాత్రలు వేసుకుంటే.. ఎంతసేపటిలో మరణం సంభవిస్తుందో కూడా వారు నెట్‌లో వెతికారు. ఆ మాత్రలు తీసుకున్నా కరణ్ ఊపిరి ఆగకపోవడంతో.. ప్రమాదంగా చిత్రీకరించేందుకు కరెంట్ షాక్ ఇచ్చారు. చాటింగ్ ద్వారా వెల్లడైన ఈ వివరాల ఆధారంగా పోలీసులు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. దర్యాప్తులో ఆమె నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు తెలిపారు. కరణ్ తనను డబ్బు కోసం వేధించేవాడని, దాంతో తాను తీవ్ర మనోవేదనకు గురయ్యానని ఆమె వెల్లడించింది. ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# తిరుమల శ్రీవాణి తరహాలో గరుడ టిక్కెట్

## టిక్కెట్ ధర ఐదువేలుగా ప్రకటన

## ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్న ఇవో

యాదగిరిగుట్ట,జూలై19: తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట వెళ్లే భక్తులకు అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. భక్తులు త్వరగా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా యాదగిరి గుట్టలో గరుడ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహా స్వామి భక్తులు త్వరగా స్వామి వారిని దర్శనం చేసుకోవడం కోసం గరుడ టికెట్ ను తీసుకొస్తామని.. ఈ టికెట్ ధర రూ.5 వేలు ఉంటుందని తెలిపారు. గరుడ టికెట్‌పై ఒక భక్తుడికి ఉదయం సుప్రభాతం నుంచి రాత్రి స్వామి వారి పవళింపు సేవ వరకు ఏ సమయంలోనైనా సాధారణ భక్తులకు అంతరాయం కలగకుండా దర్శనం కల్పిస్తామని చెప్పారు. అలాగే ఐదు లడ్డులు, కిలో పులిహోర అందించి అర్చకులతో ఆశీర్వచనం ఇప్పిస్తామన్నారు. అలాగే, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భక్తుల్లో ఆధ్యాత్మికత పెంపొందించడానికి హిందు ధర్మ వ్యాప్తి కోసం త్వరలోనే వైటీడీ పబ్లికేషన్స్ ద్వారా యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రికను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. మాసపత్రిక మొదటగా తెలుగులో తీసుకువస్తామని, రానున్న రోజుల్లో మిగితా భాషలకు విస్తరిస్తామని చెప్పారు. యాదగిరిగుట్టలో ప్రతి సంవత్సరం రూ.3 నుంచి 4 కోట్లు విద్యుత్ చార్జీ అవుతున్న నేపథ్యంలో ఆలయంలో గ్రీన్ ఎనర్జీ కాన్సెప్ట్‌ని డెవలప్ చేస్తున్నామని తెలిపారు. ఇందుకు నాలుగు మెగా వాట్ల బ్యాటరీ ఎనర్జీ, సోలార్ సిస్టమ్‌ను తీసుకువస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో యాదగిరి టీవీ ఛానల్ పెట్టాలనే ఆలోచలో ఉన్నామని తెలిపారు.



# వరద నీటి ప్రవాహం వ్యాపారస్తులకు తీవ్ర నష్టం.

### ఫోటోలకు ఫోజులు తప్పు, చేసేది లేదు.
### పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు.

హుస్నాబాద్/సిద్దిపేట జులై 19(అక్షరం న్యూస్)
హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారులు, దుకాణాలు నీట మునిగిన వ్యాపారస్తుల ఇండ్లను, బస్టాండ్ పరిసర ప్రాంతాలను బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రతిసారి కురిసిన వర్షాలకు వరద నీటి ప్రవాహం వల్ల తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని, వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో భారీ వర్షాలకు పట్టణంలోని ప్రధాన రహదారులు, దుకాణాలు నీట మునిగి వ్యాపారస్తులు ప్రతి సారి తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ అధికారులు, గత చైర్మన్ దీనికీ శాశ్వత పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు మాజీ మునిసిపల్ చైర్మన్, కమీషనర్ ఫోటోలు దిగి, సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు తప్పా, వరద నీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విఫలమయ్యారని తెలిపారు. వెంటనే పట్టణంలో వరద నీటి ప్రవాహం పోవడానికి చర్యలు తీసుకోవాలని, బస్టాండ్ లో నీళ్ళు పోవడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, అధికార



ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బోడిగే వెంకటేష్, బీజేపీ నాయకులు అబ్బిడి లింగారెడ్డి, పచ్చిమట్ల రాంబాబు, న్యాలం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 19**
: గ్రామాలలో పేరుకపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. మండలంలోని నిడిగొండలో స్థానిక సమస్యలపై సిపిఎం నాయకులు శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆరు రోజుల పాటు నిర్వహించిన సర్వేలో తేలిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నామాల యాదగిరి, వంగాల ఎల్లేష్, గోపగోని వెంకటేశ్వర్లు. రాజు, కుమ్మరికుంట్ల దాసు, బండారి యాదగిరి, తూడి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# గృహ హింస చట్టం పై అవగాహనా అవసరం



**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.**





బానోత్ సందీప్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ జి. భవాని, టిం ఇండియా ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చంద్రుగోండ మండల అధ్యక్షుడు నాసిర్, స్టేన్నా, తదితరులు పాల్గొన్నారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /19 జులై /అక్షరం న్యూస్ : గృహం చట్టం పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం. రాజేందర్ అన్నారు. శనివారం మహమ్మద్ నగర్ గ్రామం తిప్పనపల్లి, చంద్రుగొండ మండలంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ మహిళల పట్ల నిత్యం ఏదో ఒక చోట అఘాత్యాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని, చిన్న వయసులో పెళ్లి చేయడం వల్ల వారు అనేక అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారని అన్నారు. గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండ గ్రామ పెద్దలు, యువకులు, అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం నల్సా న్యూఢిల్లీ వారు ప్రవేశపెట్టిన ఆశ స్కీమ్ లో భాగంగా న్యాయమూర్తి ఇంటింటికి కరపత్రాలు పంచుతూ మరియు బాల్య వివాహ నిర్మూలన స్టిక్కర్లను ఇంటి డోర్ లకు అంటించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా, సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ %డ% వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు డా".వి. రమాదేవి, డిసిపివో యన్.ఐ.సి. ఆదురి శేషు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్

## వెల్ది మోడల్ స్కూల్ లో ఘనంగా నో బ్యాగ్ డే సెలబ్రేషన్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 19:**
మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో నో బ్యాగ్ డే సెలబ్రెషన్ను శనివారం ఘనం గా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో ప్రతి నెల మూడవ శనివారం అన్ని పాఠశాలల్లో విద్యార్థులు బ్యాగులు. పుస్తకాలు లేకుండా పాఠశాలకు హాజరై నో బ్యాగ్ డే గా పాటించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉదయం క్విజ్ పోటీలు, మధ్యాహ్నం సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ నో బ్యాగ్ డే ఇన్చార్జీ కందగట్ల గణేష్. పిఇటీలు మారపాక రాజయ్య, సానబోయిన వాసుదేవ్. పాఠశాల ఇన్చార్జీ ప్రిన్సిపాల్ మల్లం శ్రీధర్, ఉపాధ్యాయులు రుద్రమదేవి, విజయ, కట్ల రాజు, దారం శ్రీను, మోహన్ రావు.తుమ్మ రవి. షహనా సుల్తానా, వినీల. శశికుమారి, మాలతి. లలిత రామకృష్ణ స్వామి, రేణుక, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమత గ్రంథాలయం ఆధ్వర్యం లో వ్యాస రచన పోటీలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అరెంధ ఉన్నత పాఠశాల లో ఈ రోజు అంబేద్కర్ గారి పై వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి పి .అక్షిత రూ. 500, ద్వితీయ బహుమతి ఎమ్ వైష్ణవి రూ .300, తృతీయ బహుమతి డి. అక్షర రూ.200 గెలుపొందారు. విజేతలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీలత చేతుల మీదుగా నగదు బహుమతి అందుకోవడం జరిగింది. గ్రంథాలయం అనేద్జ్ఞాన నిలయం అని ప్రతి ఒక్కరు చదివి జ్ఞానం పొందాలని ప్రధానోపాధ్యాయులు బి.శ్రీలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రంథాలయాలు జ్ఞాన నిలయాలనీ ప్రతి ఒక్కరూ జ్ఞాన సముపార్జనకు కృషి చేయాలని సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# రామగుండం లో కక్షసాధింపు పాలన నడుస్తోంది

**- టిబిజికెఎస్ నాయకులను బదిలీల పేరిట ఇబ్బందులు పెడుతున్నారు**
**- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం లో కక్ష సాధింపు పాలన సాగుతుందని ,సింగరేణి లో రాజకీయ జ్యోకం ఎక్కవ అయ్యిందనీ, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులను బదిలీలతో వారిని మానసిక అందోళనకు గురిచేస్తున్నారని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. టి.బి.జి.కె.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి నాయకులు బాలసాని కోమురయ్య బదిలీలు నిలిపి వేయాలని శనివారం ఆర్జీ 2 జిఎం కు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినతి పత్రం అందించారు. అనంతరం మిడియాతో మాట్లాడుతూ... తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, నాయకులు బాలసాని కొమురయ్య లను అకారణంగా బదిలీ చేయటం అత్యంత విచారకరం అన్నారు. ఎలాంటి ఫిర్యాదులు లేనప్పటికిని ఈ బదిలీలు చేయటం కార్మిక వర్గాన్ని భయభ్రాంతులకు గురి చేసే చర్యగా అన్నారు.
మాదాసి రామమూర్తికి 13 నెలల సర్వీసు, బాలస్వామి కొమరయ్యకు 8 నెలల సర్వీస్ మాత్రమే ఉంది. పదవి విరమణకు దగ్గరగా ఉన్న సమయంలో బదిలీ చేయటం ఆ కుటుంబాలను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బంది పెట్టి చర్య మాత్రమే అవుతుందన్నారు
ఏకపక్షంగా, ఆకారణంగా చేసిన బదిలీలను రాజకీయ ప్రేరేపిత చర్య అని, పనిలో ప్రతిభ, ప్రవృత్తిపట్ల నిబద్ధత కలిగిన ఉత్తమ ఉద్యోగులను బదిలీ చేయడం సంస్థకే నష్టదాయకం అన్నారు.



ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం నినాదంతో పనిచేసి సింగరేణి సంస్థ లో రాజకీయ జోక్యాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని , బదిలీ చేసిన వారిమి సర్వీస్ కాలాన్ని, వారి పనితీరులను పరిగణలోకి తీసుకొని మానవతా దృక్పథంతో తక్షణమే వారి బదిలీలను నిలుపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు అయులి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి ప్రభాకర్ రెడ్డి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాంతారావు








**మద్నూర్ /జులై 19 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గ్రామ గేటు వద్దా నూతన సబ్ స్టేషన్ ను స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ప్రారంభించడం జరిగింది. 33/11 గల సబ్ స్టేషన్ ప్రారంభం కావడం తో మండల వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కానీ అభివృద్ధి పనులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం లో జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి పాటు పడటం జరుగుతుందని తెలిపారు. పెద్ద ఎక్లరా గ్రామ శివారులో నూతన సబ్ స్టేషన్ ప్రారంభించడం వలన మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా, రాచుర్, జుక్కల్ మండలంలోని నాగల్గావ్, బిచ్కుంద మండలంలోని రాజుల్ల, కందర్ పల్లి గ్రామాలకు ఈ సబ్ స్టేషన్ నుండి 5 గ్రామాలకు కరెంటు పుష్కాలంగా సరఫరా కావడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండల స్థాయి నుంచి గ్రామా స్థాయి ప్రజలకు వర్ష కాలంలో ఇబ్బందులు కలుగకుండా లక్షల రూపాయలు మంజూరు చేసి నూతన సిసి రోడ్డు పనులు వేసి గ్రామ స్థాయి ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో జుక్కల్ నియోజక వర్గం ను అభివృద్ధి లేక పూర్తి స్థాయిగా వెనకబడ్డ విషయాన్నీ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ రైతు, పేద ప్రజలకు అండగా ఉండే పార్టీ అనీ తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ డంకా మొగడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకోవెళ్లాలని తెలిపారు. నియోజక వర్గం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.వెనుక బడ్డ నియోజక వర్గాన్ని విద్యా హబ్ గా మార్చి ఇక్కడి విద్యార్థులకు జ్ఞాన వంతులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, మీర్జాపూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, హన్మంత్ రావు దేశాయి, చౌలవార్ హన్మాండ్లు స్వామి, విట్టల్ గురూజీ, మహేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

# 28న సిద్దిపేటలో జరిగే బిఎన్ఆర్ కే స్ సభను విజయవంతం చేయాలి

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 19 :**
బిఎన్ ఆర్ కేస్ భవన నిర్మాణం గల కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిద్ది పేటలో ఈ నెల 28 న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రన్న పిలుపుమేరకు పెద్ద సంఖ్యలో కార్మికులను తరలించాలి కోరుతూ శనివారం జనగామ జిల్లాలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ సభ్యులు పానుగంటి కాలేవు రాష్ట్ర కార్యదర్శి రాస మల్ల కొమురయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులను పట్టించుకోలేదు,కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రిని ప్రకటించమని ముఖ్యమంత్రి దృష్టి కూడా తీసుకోవడం జరిగింది. దాని ఫలితమే కార్మిక శాఖ మంత్రిని ప్రకటించడం జరిగిందని వారన్నారు, రాష్ట్ర అధ్యక్షులు మంత్రిని కలిసి సిద్దిపేటలో సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభకు 14 రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ప్రతి కార్మికుడు ఒక కంకణబద్ధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య, జిల్లా కోశాధికారి రామన్నతాండ్ర, జిల్లా ఉపాధ్యక్షులు నాగిళ్ళ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల బిక్షపతి,కార్యదర్శి కుంటి భీమయ్య గణపాక లక్ష్మయ్య, పేట రాములు ఆనంద స్వామి,నిర్మల సత్యం, బద్దింటి బాబు, లింగాల ఘనపూర్ మండల అధ్యక్షులు జాగిలాపురం రమేష్,స్టేషన్ ఘన్పూర్ మండలం ఇన్చార్జి చింత జ్యోతి,జనగామ టౌన్ అధ్యక్షులు ఎండి షరీఫ్, ఉపాధ్యక్షులు తిప్పారం చందర్,నీరటి



వెంకటయ్య, నీరోటి వీరస్వామి,చింత రామ నరసయ్య, దారం రవి, పరశురాములు,యాకయ్య, ఎల్లయ్య బొట్ల,యాకూబ్ రఘునాథ్ పల్లి మండలంలో లక్ష్మీ తండా గ్రామ అధ్యక్షులు రవీందర్ నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ రవి, తదితర కార్మికులు పాల్గొన్నారు

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు







**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**
**అన్ని పథకాల అమలు మహిళల పేరునే**
**వైరా నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే**

**ఖమ్మం జులై 19 (అక్షరం న్యూస్)**
మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, వైరా మార్కెట్ యార్డ్ లో శనివారం నిర్వహించిన వైరా నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరంట్, వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం లాంటి ఎన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు.
వైరా నియోజకవర్గంలో 200 కోట్లతో సిమెంట్ రోడ్డులు నిర్మించామన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తున్నామన్నారు. రూ. 125 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్ళు, వంద పడకల ఆసుపత్రి లాంటి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో మహిళల ఆర్థికాభివృద్ధి కి 15 స్త్రీ టీ సెంటర్లు, షీరాక్స్ సెంటర్లు 3, ఆర్టీసీ అద్దె బస్సులు 5, వివిధ రకాల యూనిట్ లు మహిళా సంఘాలకు అందజేశామన్నారు.
వైరా నియోజకవర్గ పరిధిలో 702 మహిళా సంఘాలకు 77.05 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 4.83 కోట్ల 26 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రమాద భీమా క్రింద 60 లక్షలు, 42 లక్షల లోన్ భీమా మంజూరు చేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3855 రేషన్ కార్డులు జారీచేసినట్లు, 10882 మంది సభ్యులను కొత్తగా చేర్చడం జరిగినట్లు తెలిపారు.
కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి సెప్టెంబర్, 2024 వరకు వైరా నియోజకవర్గ పరిధిలోని 3796 సంఘాలకు 37960 మంది సభ్యులకు 4.24 కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు. మహిళా క్యాంటీన్ లు, స్త్రీ టీలు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీరాక్స్ కేంద్రాలు, యూనిఫామ్ స్టిచ్చింగ్, కామన్ సర్వీస్ సెంటర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులతో ఆర్థికంగా నిలద్రొక్కుకొని, అంచెలంచెలుగా ఎదిగేటట్లు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డుల క్రింద జిల్లా వ్యాప్తంగా 19690 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, కొత్తగా 62428 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల నందు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు.
కార్యక్రమంలో వడ్డీ లేని రుణాలు, లోన్ భీమా, ప్రమాద భీమా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అదనపు డిఆర్డీవో జయశ్రీ, వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, నియోజకవర్గ తహసీల్దార్ లు, ఎంపిడివో లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా 5రోజుల కార్యాచరణ పాటించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం జులై 19 (అక్షరం న్యూస్)**

స్వచ్ఛ సర్వేక్షణ్ %-% 2025 లో భాగంగా గ్రామాల పరిశుభ్రతను పెంపొందించేందుకు ఐదు రోజుల కార్యాచరణను అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద ప్రతి వారం ఐదు రోజుల కార్యాచరణను పాటించాలని సూచించారు. సోమవారం రోజున బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, వాటి స్థానంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటాలని ఆదేశించారు. మంగళవారం తడి చెత్త%-%పొడి చెత్త వేరు చేయడం వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇక నుంచి ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజుల్లోనే పొడి చెత్తను సేకరించాలని తెలిపారు.బుధవారం రోజున ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో పనికిరాని వస్తువులను తొలగించడం, నీటి నిల్వలు లేకుండా చూసేలా చర్యలు తీసుకోవడం, నీటి నిలువుదల చోట్ల ఇంకుడు గుంతలు త్రవ్వే పనులు చేయాలని సూచించారు. గురువారం రోజున డ్రైనేజీల శుభ్రత, దోమల నివారణకు మందుల పిచికారీ, కమ్యూనిటీ మరుగుదొడ్ల శుభ్రత చేపట్టాలని చెప్పారు. శుక్రవారం నాడు ప్రతి ఇంటి ఆవరణంలో మరుగుదొడ్ల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఇండ్లలో మరుగుదొడ్ల వాడకం, తడి%-%పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు షెడ్ల నిర్వహణ, మురుగు నీటి ప్రవాహం, పారిశుద్ధ్యం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఐదు



రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం మరింత సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రానున్న బుధవారం లోపు ప్రతి గ్రామపంచాయతీలో మ్యాజిక్ సోక్ పిట్లు పూర్తిగా నిర్మించాలి. అలాగే, పిచ్చి మొక్కల నుండి వచ్చిన వ్యర్థాలతో బయోచార్ తయారు చేసి, దానిని మరుగునీటి శుభ్రత, దోమల నివారణకు ఉపయోగించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ఏబీసీడి డ్రైవ్‌ల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వనమోత్సవ లక్ష్యాలను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# వైద్యాధికారులు, సిబ్బంది కార్యక్రమాల నిర్వహణ పనితీరు బాగుంది

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం జూలై 19 (అక్షరం న్యూస్)**
ఏజెన్సీ ఏరియాలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆసుపత్రులలో పనిచేయుచున్న వైద్యాధికారులు, సిబ్బంది కార్యక్రమాల నిర్వహణ పనితీరు చాలా బాగుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం సాయంత్రం తన ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి ఏజెన్సీ ఏరియాలో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడపబడుతున్న సిహెచ్ సి ల పనితీరుపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం, పాల్వంచ, చర్ల, మణుగూరు, ఇల్లందు, బూర్గంపాడు, అశ్వరావుపేట సిహెచ్ సి లలో అన్ని రకాల వైద్య పరీక్షలకు డాక్టర్ల నియామకం జరిగిందని అందులో పనిచేసే డాక్టర్లు, వైద్య సిబ్బంది పనితీరు చాలా బాగుందని, ఏజెన్సీ ఏరియాలో అన్ని డిసీజులకు సంబంధించిన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వైద్య పరీక్షలు చేయడం వలన చాలావరకు గ్రామాలలో వ్యాధుల తీవ్రత తక్కువగా ఉందని అన్నారు. పీహెచ్సీలలో మరియు సిహెచ్ సి లలో డయాలసిస్ ట్రీట్మెంట్ తో పాటు నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలని, ప్రతిరోజు ఓపికి సంబంధించిన పేషెంట్ల వివరాలు తప్పనిసరిగా రికార్డులలో పొందుపరచాలని అన్నారు. ఈ మూడు నెలలు మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరింత జాగ్రత్తలు వహించాలని, అలాగే వరదల వలన ముంపునకు గురి అయ్యే గ్రామాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చూడాలని వైద్యాధి కారులకు సూచించారు. త్వరలో చర్ల సిహెచ్ లో కొత్తగా ఆపరేషన్ థియేటర్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని తప్పకుండా రావాలని డిసి హెచ ఎస్ రవిబాబు పిఓను కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ, ఆర్ఎంఓ సంతోష్, నర్సింగ్ పర్యవేక్షకురాలు యశోద, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం రేడియో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో జిల్లా కలెక్టర్





**భద్రాద్రి కొత్తగూడెం జులై 19 (అక్షరం న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనతో, ప్రజలతో నేరుగా పరస్పర చర్య కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటలకు ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం కేంద్రం ద్వారా అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం అనే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలకు లైవ్ ఫోన్ కాల్‌ల ద్వారా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించడంతో, వివిధ మండలాల నుంచి ఎన్నో ప్రశ్నలు, అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు . ప్రజలు ఆరోగ్యం, విద్య, గ్రామీణ రహదారులు, తాగునీటి సమస్యలు, రేషన్ కార్డుల జారీ, పెన్షన్ జాప్యం, వ్యవసాయ సవాళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక అంశాలను ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ ప్రతి అంశాన్ని ఆసక్తిగా వినడంతోపాటు, సమస్యలపై తక్షణ స్పందన ఇచ్చారు. కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖలకు తక్షణం సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి అభిప్రాయం ఎంతో విలువైనది. ప్రజల అభ్యర్థనలు, సమస్యలు పాలనకు మార్గదర్శకంగా పనిచేస్తాయి అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడే ఈ తరహా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాం అని తెలిపారు.అలాగే, వ్యవసాయం వ్యర్థం కాదని, అది జీవనాధారం అని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత అందరూ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా ఉన్న భూములను సద్వినియోగం చేసుకుంటూ ఆయిల్ ఫామ్, మునగ సాగు, చేపల పెంపకం వంటి ఆధునిక వ్యవసాయ మోడళ్ల ద్వారా యువత ఆర్థికంగా ఎదగాలి అన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు.జిల్లాలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియజేస్తూ, ప్రతి పౌరుడు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యుడిగా ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ హెడ్ కోలిపాక శంకర్ రావు, సిబ్బంది ప్రభాకర్, ఆనంద్,సుమన్,కోటేశ్వర రావు, కట్ట రామకృష్ణ, శ్రీనివాస్ మహిళా రేడియో జాకీ లు పాల్గొన్నారు.

# మ్యూజియం రూపొందించడం చాలా సంతోషం

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్**



**భద్రాచలం జూలై 19 (అక్షరం న్యూస్)**
పాత తరం గిరిజన సంస్కృతి వారి కట్టుబాట్లు నేటి బాలబాలికలు తెలుసుకొని ఆచరించే విధంగా మ్యూజియం రూపొందించడం చాలా సంతోషంగా ఉందని మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల పిఎం హెచ్ హాస్టల్ హెచ్ఎం సావిత్రి అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆ పాఠశాలల విద్యార్థులు 425 మంది, 20 మంది ఉపాధ్యాయులు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడం, వాటి యొక్క చరిత్ర ప్రదర్శించడం విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందన్నారు. విద్యార్థులకు ఆట విడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, గిరిజన వంటకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, సరిత, పిడి వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు మ్యూజియం నిర్వహకులు మాధవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి పాఠశాలలో ఘనంగా తెలంగాణ బోనాల వేడుకలు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 19 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలోని స్థానిక ప్రగతి పాఠశాల ఆవరణలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని గుర్తు చేశారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని వారు కొనియాడారు. బోనాల పండుగ సందర్భంగా విద్యార్థులు ఇంటి వద్ద నుండి తయారుచేసిన నైవేద్యాన్ని తలపై పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పిల్లలు చేసిన నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వానలు పడాలని ప్రత్యేక పూజలు, అభిషేకాలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 19 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మహిళలు తడి బట్టలతో బొడ్రాయి, హనుమాన్ విగ్రహాలకు పాలు, నీటితో అభిషేకం చేశారు. వర్షాలు లేక పొలాలు సాగు కావడంలేదని, సాగైనా పొలాలు కూడా ఎండిపోతున్నాయని, ఇప్పటికైనా దయ చూపి వర్షాలు కురిపించాలని పూజలు చేశారు. ఓ వాన దేవుడా ఇకనైనా కరుణించవయ్య అంటూ గ్రామ ప్రజలు దేవుళ్ళని వేడుకున్నారు.

# కృష్ణవేణి లో ఆషాఢ మాస గోరింటాకు బోనాల సంబురాలు..



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 19 అక్షరం న్యూస్:**
స్థానిక రామగిరి మండలం కల్వచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో అషాడ మాస గోరింటాకు మరియు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు విద్యార్థినిలు అందరూ గోరింటాకు తో హాజరైనారు. అధిక మంది విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారి వేషధారణలో పోతురాజు వేషాలలో వచ్చి కార్యక్రమమునకు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో బోనాలతో హాజరైనారు. దాదాపు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులచే స్థానిక తెలంగాణ చౌరస్తా నుండి మార్కెట్ రోడ్ వరకు 100 బోనాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మన తెలుగు వారి ప్రతి పండుగ యొక్క సంస్కృతి, సంప్రదాయాల గురించి పిల్లలకు తెలుపుతూ ఇప్పుడు ఇక ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, మన సంస్కృతి, సంప్రదాయాలు కపాడే విధంగా ఈ లాంటి కార్యక్రమాలు చేయడం లో మన కృష్ణవేణి ముందుంటుందని తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న అధికారిని సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 19 అక్షరం న్యూస్:**
ఆర్జీ -3 ఏరియా జిఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న డివైపిఎం గుర్రం శ్రీహరి జైపూర్ ప్లాంట్ లోని విజిలెన్స్ డివైపియంగా బదిలీ అయిన సందర్భంగా శనివారం వారికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన ఆర్జీ 3 ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం శ్రీహరి అనతికాలంలోనే మన ఏరియాలో మంచి పేరు తెచ్చుకున్నారని, కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపించడం జరిగిందనీ తెలిపారు అలాగే ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణమైనప్పటికీ వెళ్లిన చోట ఎంత మంచి పేరు తెచ్చుకున్నామనేది ముఖ్యమని, భవిష్యత్తులో విజిలెన్స్ డిపార్ట్మెంట్లో కూడా తనదైన శైలిలో పనిచేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి, కంపెనీకి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ వెంకటస్వామి, తోట రవికుమార్, జిఎం కమిటీ మెంబర్స్ మల్లిక మరియు సెక్రటరీ లు జ్యోతి,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీవీ కెమెరాల సహాయంతో చైన్ స్నాచింగ్ నేరస్తుల పట్టివేత

**చోరీ కేసు గురించి వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి తిరుపతిరావు**

**ఒక్క సీసీటీవీ కెమెరా 100 మంది వ్యక్తులు లతో సమానం జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్**

**మహబూబాబాద్ /కేసముద్రం / జూలై 19(అక్షరం న్యూస్ ):-**



కల్వల గ్రామ శివారులో బొడ్డు వెంకటమ్మ, భర్త: (లేట్) వెంకటయ్య వయసు 65 సం" అను వృద్ధ మహిళ శుక్రవారం నాడు ఉదయము అందాల 11 గంటల సమయంలో తన చేను వద్ద రోడ్డు పక్కన పని చేసుకుంటుండగా సదరు మహిళా దగ్గరికి ఇద్దరు వ్యక్తులు బ్లూ కలర్ స్కూటీ పై కల్వల నుండి మహబూబాబాద్ వైపుగా వెళ్తూ వృద్ధ మహిళ ఒంటరిగా ఉండడం గమనించి తనపై దౌర్జన్యం చేస్తూ తన మెడలోని బంగారు గొట్టాల గొలుసుని తెంచుకుని బండిమీద పారిపోయారని సమాచారం రాగ కేసముద్రం పోలీస్ లు వెళ్లి అక్కడ అట్టి నేరస్తలానికి చుట్టు పక్కల సీసీటీవీ కెమెరా పెట్టుకోగా అట్టి బ్లూ కలర్ స్కూటీ ని నేరస్తులని కెమెరా సహాయంతో గుర్తించి వారి పైన నిఘా పెట్టి ఇట్టి కేసును చేదించే క్రమంలో బాగంగా 5 టీం లుగా విడిపోయి మహబూబాబాద్,నెల్లికుదుర్ గూడూర్ వైపుగా నిఘా పెట్టి గాలిస్తుండగా శనివారం ఉదయం సుమారు 12:00 గంటల సమయంలో ఇనుగుర్తి కోరుకొండపల్లి రోడ్ దగ్గర సదరు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి దొంగసొత్తు, స్కై బ్లూ కలర్ స్కూటీ, మరియు రెండు సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకోవడం జరిగింది.ప్రజలు సీసీటీవీ కెమెరాల యొక్క ఉపయోగాన్ని గుర్తించి,ఒక్క సీసీటీవీ కెమెరా వంద మంది వ్యక్తులతో సమానం కావున గ్రామాలలో ముక్యమైన ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాలు పెట్టుకోవలసిందిగా ఎస్పి రామ్నాథ్ కేకన్ మహబూబాబాద్ సూచించినారు.ఇట్టి కేసును చేదించే క్రమంలో మొత్తం పర్యవేక్షించేటటువంటి మహబూబాబాద్ డిఎస్పీ ఎన్ తిరుపతి రావు ని అలాగే కీలకపాత్ర పోషించినటువంటి రూరల్ సీఐ పి సర్వయ్య ని, సిసిఎస్ సిఐ హతిరంని, కేసముద్రం ఎస్సై జి మురలీధర్ రాజ్,నెల్లికుదురు ఎస్సై సిహెచ్ రమేష్ బాబు ని,మరియు సిసిఎస్ ఎస్సై తాహెర్ బాబా ని, మరియు సిబ్బందిని ఎస్పీ మహబూబాబాద్ రామ్నాథ్ కేకన్ అభినందించడం జరిగింది.నిందితుల వివరములు,మౌర్య హేమంత్, తండ్రి వీరన్న, వయస్సు: 25 సంవత్సరాలు, కులం: లంబాడ,అవుసలి తండా, తారసింగ్ బావి నెల్లికుదుర్ మండలం మహబూబాబాద్ జిల్లా.రూన్వాల్ వినోద్ కుమార్ తండ్రి శ్రీను వయసు:33 సంవత్సరాలు కులం: లంబాడ వృత్తి: బంగారు వెండి నగల తయారీ పని,నివాసం పాత బజార్, చేపల మార్కెట్ మహబూబాబాద్. ఈ సందర్భంగా రూరల్ సిఐ సర్వయ్య ప్రతి ఒక్కరు సిసి టీవీ కెమెరాను అమర్చుకోవాలి అని ఆయన తెలిపారు.

# పరమార్శ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 19 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శనివారం సుంకె శ్రీనివాస్ దశ దినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించి వారి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్, మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ధర్మల రాజ సంపంత్,మండల సోషల్ మీడియా ఇంచార్జీ బర్ల కుమార్ నాయకులు..కాపరబోయిన భాస్కర్, దుబ్బాక సత్య రెడ్డి,బాద్రపు ప్రశాంత్,వేగోలపు మల్లయ్య,బత్తిని ప్రశాంత్, సల్పల సదానందం,సందనవేన కుమార్,బొంగురాల రవి, ఉడుత శంకర్, గుమ్మడి ప్రసాద్,మట్ట రాజు,కాట అనిల్,కొవ్వూరి సురేష్,బెజ్జల రాజయ్య, శ్రావణ్,ధర్మల సాయి,బర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా**

**శేరిలింగంపల్లి జులై 19 అక్షరం ప్రతినిధి**



సమస్త ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ఆడపడుచులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, శ్రేయభి లాషులకు ఆషాడ మాస బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యార్థుల ప్రమాణాల పెంపుకు చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 19 అక్షరం న్యూస్**



విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం విద్యార్థుల ప్రమాణాల పెంపుకు చేపట్టాల్సిన చర్యల పై సంబంధిత అధికారులు, హెడ్ మాస్టర్ లతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన సర్వేలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 9వ తరగతి, 10వ విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం చదివి అర్థం చేసుకోవడం కేవలం 53 శాతం మాత్రమే చేయగలుగుతున్నారని, భాష అర్థం చేసుకోలేక పోతే మ్యాథ్స్, సైన్స్ వంటి పాఠ్యాంశాలు అర్థం చేసుకోలేరని , దీనిని హెడ్ మాస్టర్ లకు నోట్ చేసుకోవాలని, పిల్లలకు భాష పై కనీస పరిజ్ఞానం పెరిగే విధంగా విస్తృతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. 9వ తరగతి లో 31 శాతం విద్యార్థులకు మాత్రమే బేసిక్ మ్యాథ్స్ బాగా చేస్తున్నారని, రాష్ట్రంలో 40% ఉంటే మన దగ్గర ఇంకా తక్కువ ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గణిత ఉపాధ్యాయులతో హెడ్ మాస్టర్ లు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని, మన దగ్గర ఉన్న విద్యార్థులకు వినూత్న పద్ధతులలో విద్యాబ్యాసం నేర్పించాలని, ఇదే ఫలితాలు కొనసాగితే ఉపాధ్యాయులు సెలవు పై వెళ్ల వచ్చని కలెక్టర్ తెలిపారు. సైన్స్, సోషల్ సబ్జెక్టులలో కూడా మన దగ్గర 30% విద్యార్థులు మాత్రమే రాణిస్తున్నారని, ఇది చాలా ఆందోళనకరమైన అంశమని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ సంబంధించి ఉన్న పెండింగ్ ఇబ్బందులు వారం రోజులలో సెట్ చేసుకోవాలని, వారం రోజులలో 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలోని హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులతో పాటు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్స్ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ సిలబస్ సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. స్టాఫ్ మీటింగ్ లలో అకాడమిక్ చర్చలు జరగాలని, ప్రతి నెల 25న పాఠశాలలను ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి విద్యార్థులు ప్రగతి సిలబస్ అమలు బోధన అభ్యాస ప్రక్రియపై సమీక్షించాలని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల ఐచ్చిక సెలవుల జాబితాను విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పంపించాలని, హై స్కూల్ మానిటరింగ్ మరింత పెరగాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆయిల్ ఫామ్ లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి**

**సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువులు సిద్ధం చేయాలి**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట సాగు, ఎరువుల లభ్యత తదితర అంశాల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 19 అక్షరం న్యూస్**



ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగు, ఎరువుల లభ్యత తదితర అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడ్డా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువులు కొనుగోలు చేయాలని, ముందుగానే స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకుంటే వాటి పోషక విలువలు తగ్గిపోతాయని, దీనిపై వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 10% లక్ష్యం కూడా పూర్తి చేయలేదని అన్నారు. రాబోయే రబీ సీజన్ లో పెద్ద ఎత్తున రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చూడాలని, 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కల తో పాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సిద్దిపేట లో నూతన ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయిందని మరో నెల రోజులలో ప్రారంభమవుతుందని అన్నారు.ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**మహబూబాబాద్ /కేసముద్రం జూలై 19/ (అక్షరంన్యూస్ ):**
–కల్వల గ్రామానికి చెందిన ఆరేపు వెంకటమ్మ భర్త కనకయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపి. అదేవిధంగా వారి యొక్క కుటుంబానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరమాండ్ల ఎల్ల గౌడ్,పెదగాని రవి,మేక వెంకన్న,దాసరి వీరస్వామి,వేల్పుల యాకయ్య,జల్లే వెంకటయ్య, ఆరేపు వీరయ్య,పారానంది శ్రీను, జల్లే పుల్లయ్య మరియు యూత్ సభ్యులు ఆరేపు అనూఫ్,ఆరేపు ప్రవీణ్, జల్లె భాష తదితరులు పాల్గొన్నారు.

## 90 ఏళ్లుగా తెలంగాణ జిల్లాల క్రికెట్‌కి అన్యాయం జరుగుతుంది

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 19/(అక్షరం న్యూస్ ):-**



తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న జనరల్ బాడీ మీటింగ్ ని అడ్డుకోవడానికి ప్రయత్నించడం జరిగింది.గత 90 ఏళ్లుగా తెలంగాణ జిల్లాల క్రికెట్ కి అన్యాయం జరుగుతున్న సందర్భంగా శనివారం నాడు జిల్లా క్రికెట్ కి న్యాయం చేయాలని గ్రామీణ క్రీడాకారులను గుర్తించి తగిన అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అలాగే హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలకు 209 క్లబ్బు ఉండగా తెలంగాణ ఉమ్మడి 8 జిల్లా లకు కేవలం 8 క్లబ్బులు మాత్రమే అప్లికేషన్ ఇవ్వడం జరిగింది.దాన్ని ఖండిస్తూ తెలంగాణ జిల్లాలకు 300 క్రికెట్ క్లబ్బులు అఫిలియేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ స్టేడియం ని ముట్టడించడం జరిగింది. ఇప్పటికైనా స్పోర్ట్స్ మినిస్టర్ స్పందించి తెలంగాణ గ్రామీణ క్రీడకరులకు న్యాయం చేయాలని లేని పక్షాలు బీసీసీఐకి చెప్పి తెలంగాణ కి సపరేట్ అసోసియేషన్ కి సహకరించగలరని టి సి జేఏసీ అడ్వయిజర్ పాయిరాల శరత్ యాదవ్,మాజీ విజ్జి ట్రోఫీ ప్లేయర్ మాజీ హెచ్ సి ఏ ప్లేయర్ కాకతీయ యూనివర్సిటీ మాజీ కెప్టెన్ మాట్లాడారు.ఇట్టి కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి టి సి జె ఎ సి జిమ్మి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 19(అక్షరం న్యూస్ ):**
–కేసముద్రం మండలంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం శనివారం నాడు మహబూబాబాద్ అడిషనల్ జే ఎఫ్ సి ఎం ఏ. కృష్ణ తేజ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు సుమారు 150 మంది పిల్లలకు చట్టాలపై అవగాహన మరియు రాగింగ్. గంజాయి డ్రగ్స్ ఆల్కహాల్ వంటి దురాలవాట్లు చేసుకోవద్దని చదువుపై శ్రద్ధ చూపాలని షీ టీమ్స్ డయల్ 100, బాల్యవివాహాలు మొదలగు అంశాలపై అవగాహన సదస్సు కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి అజీమ్, మరియు గురుకులం ప్రిన్సిపాల్ కే హర్షిత, ఎస్సై మురళీధర్ రాజు,సెకండ్ ఎస్సై కేసముద్రం నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు..

**సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రం దేశంలో తెలంగాణ...**
**గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపను పోలేదు...**
**గత పాలకులు వడ్ల కటింగ్ పేరుతో రైతులను నట్టెట్ట ముంచారు...**
**మీ విజ్జన్న ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం వడ్ల కటింగ్ ఉండదు...**
**పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి రూరల్ జూలై 19 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం పాలితం, కాసులపల్లి, గోపయ్యపల్లి గ్రామాల్లో శనివారం రోజున సీసీ రోడ్లు, డ్రైనేజీలు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు...
ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సర కాలంలోపే 10 సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అన్నారు గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్దు తరుగు పేరిట దోపిడి చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేశారని అన్నారు.. అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు



నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే 29 రాష్ట్రలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నిరుపేదలందరికి సన్నబియ్యం అందించి మూడుపూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని అన్నారు అలాగే బి. ఆర్. ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు రైతులు పండించిన పంటలకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని అలాగే గతంలో ఇసుక, మట్టి అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు అలాగే దశలవారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు.. సంవత్సర కాలంలోనే ఎన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు నేను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా గెలిపించాలని ప్రజలను కోరారు..ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, డైరక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**రాష్ట్రంలో బలమైన పార్టీగా బీజేపీ**
**ప్రజలు నమ్మలేని స్థితిలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు**
**పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి**

**పెద్దపల్లి టౌన్ జూలై 19 అక్షరం న్యూస్**
కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మకం కోల్పోయారని 10సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పేద ప్రజలకు న్యాయం చేయలేదని ఇప్పుడు అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే తరహాలో పాలించుతుందని సాధ్యంకానీ పథకాలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని అన్నారు పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి అన్నారు ఎన్ రాంచందర్ రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించబడింది జిల్లా కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే యెండాల లక్ష్మీనారాయణ పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు నేతకాని వెంకటేష్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ గోమాస శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం



ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా ఈ కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనుకూల వాతావరణం ఉందని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి సీట్ల కైవసం చేసుకోవాలని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో విఫలల గూర్చి కాంగ్రెస్ పార్టీ ఇచ్చి అమలు చేయని హామీల పైన ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు ఈసారి బీజేపీని కోరుకుంటున్నారనీ స్పష్టం చేశారు ప్రజల ఆకాంక్షల మేరకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ప్రతి గ్రామగ్రామాన కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి అన్నారు కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలను వారసత్వ రాజకీయాలను ప్రజలకు ఎత్తిచూపాలని అలాగే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజెయాలి అని కార్యకర్తలకు సూచించారు ఈకార్యశాల కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు సురేష్ రెడ్డి నారాయణరెడ్డి రామగుండం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమవారం లావణ్య తదితరులు పాల్గొన్నారు

## పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 19/(అక్షరం న్యూస్ ):**



–కేసముద్రం మండలం లో వ్యవసాయ అధికారి బి వెంకన్న కేసముద్రం మండలంలోని పలు ఎరువుల దుకాణాలు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెంటర్ లను తనిఖీ చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు యూరియా మరియు ఇతర ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ మరియు,గోదాం బ్యాలెన్స్,ఈపాస్ బ్యాలెన్స్ సమానంగా ఉండేటట్లు ప్రతిరోజు చూసుకోవాలని వారు సూచించారు.స్టాక్ బోర్డులు,ఇన్వాయిస్లు,ఓ ఫాములు ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని వారు సూచించారు.ఎవరైనా డీలరు ఎరువుల కొరత సృష్టించిన, అధిక ధరలకు విక్రయించిన ఎరువులు నియంత్రణ చట్టం 1985 ప్రకారం మరియు నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు సూచించారు.వారు మాట్లాడుతూ కేసముద్రము మండలంలో ప్రైవేటు ఎరువుల దుకాణాలు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా 323 మెట్రిక్ టన్నులు,డిఏపి 53 మెట్రిక్ టన్నులు,పోటాష్ 44 మెట్రిక్ టన్నులు,సూపర్ 115 మెట్రిక్ టన్నులు,కాంప్లెక్స్ ఎరువులు 534 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నది కావున రైతు సోదరులు ఎటువంటి అధైర్యపడవద్దని వారు సూచించారు.కావలసిన రైతులు ఆధార్ కార్డు తీసుకువెళ్లి యూరియా మరియు ఇతర ఎరువులను పొందాలని వారు సూచించారు.వారు మాట్లాడుతూ ప్రస్తుతము పత్తి మరియు మొక్కజొన్న పంట 25 నుంచి 30 రోజుల వయసులో ఉన్నందున పంటలలో మోతాదుకు మించి యూరియా వాడినట్లయితే రసం పీల్చే పురుగుల బెడద, కలుపు బెడద ఎక్కువై పంటకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున,యూరియా మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులను మొక్కకు కావలసిన మోతాదులోనే అందియాలని వారు సూచించారు.అదేవిధంగా వ్యవసాయ అధికారి కేసముద్రం రైతులకు నానో యూరియా మీద అవగాహన కల్పించడం జరిగింది.

## నీ క్షయ మి(తనిక్షయ్ పోషణ్ తోటీబీ నిర్మూలన

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 19(అక్షరం న్యూస్)



గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గంగారం నందు ప్రధానమంత్రి టీవీ ముక్తాభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది అనుమానితులను ఎక్రే పరీక్షల నిమిత్తం గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి 102 అర్ బి ఎస్ కె వెహికల్ ద్వారా తరలించారు క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారి నుండి తెమడ సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఇట్టి క్యాంపులో భాగంగా బరువు తక్కువ ఉండి తరచు వ్యధుల భరిన పడేఅంగన్వాడి పిల్లలను, వ్యాధి లక్షణములున్న పాఠశాల విద్యార్థులను స్థానిక వైద్యాధికారి మండల ప్రత్యూష పరీక్షించారు. అదేవిధంగా క్షయవ్యాధి మందులు వాడుతున్నటువంటి 11 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు తన సొంత ఖర్చులతో పోషకాహార కిట్స్ పంపిణీ చేయడం జరిగింది .అనంతరం డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ టీబి ని నయం చేయాలంటే క్రమం తప్పని మందులతో పాటుగా మంచి ఆహారం తీసుకుంటే త్వరగా తగ్గిపోతుంది అని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ శ్రీకాంత్ లక్ష్మి స్టాఫ్ నర్స్, రమాదేవి ఎఎన్ఎంలు రాజు ల్యాబ్ టెక్నీషియన్ శ్రీరాములు రాంబాబు మోహన్ టీవీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ భాస్కర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్యాపూర్ పోచమ్మ గుడిల పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాడం బోనాల పండుగ సందర్భంగా మల్యాపూర్ గ్రామంలో పోచమ్మ గుడిలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని కోరుకున్నారు. మార్గం మధ్యలో పూర్తిగా శిథిలమైన మల్యాపూర్ నుండి గంగానగర్ వెళ్ళే ప్రధాన రోడ్డు కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే గారు వెంటనే నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# రామగుండం లారీ యజమానుల సంఘం నాయకులతో ఎమ్మెల్యే సమావేశం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లారీ యజమానుల సమస్యలపై గోదావరిఖని లారీ సంఘు కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ ప్రతినిధి రాజ్ ఠాకూర్ పాల్గొని లారీ కుటుంబాలకు నిత్యావసర భద్రత కల్పించడం తన బాధ్యత అని తెలిపారు.అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. స్థానిక లారీ యజమానులకు కాంట్రాక్టుల్లో ప్రాధాన్యం కల్పించేలా ఉరేవి ఎరువుల సంస్థ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అవసరమైతే ఉద్యమం చేసి సమస్యలు పరిష్కరిస్తానని స్పష్టం చేశారు.హుజురాబాద్ రోడ్డుపై గతంలో చేసిన కృషికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశం సంతృప్తికరంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో లారీ సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, ఇతర సంఘ నాయకులు, కాంగ్రెస్ పక్షానికి చెందిన నాయకులు, పూర్వ ప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# రామగుండం 7వ డివిజన్ సమస్యలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారులకు ఆదేశాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం 7వ డివిజన్ సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు వస్తోంది. స్థానిక కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఎండి నజీమ్ ఇటీవల ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ను కలుసుకుని ప్రజల అభ్యర్థనలపై వివరించారు.ఈ నేపథ్యంలో, ఎమ్మెల్యే స్వయంగా శనివారం డివిజన్లో పర్యటించి సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు. ప్రజల జీవన ప్రమాణం మెరుగుపరచడం లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, “డివిజన్ అధ్యక్షుడు నజీమ్ పిలుపుతోనే ఇవాళ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చాను. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తున్నాం. ప్రజల సహకారం అవసరం. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే స్థానిక నాయకులకు తెలియజేయండి,” అని సూచించారు.ఈ సందర్భంగా నజీమ్ మాట్లాడుతూ, “ప్రజల కష్టాలను నా బాధలుగా భావిస్తున్నాను. గత పదేళ్లలో 100 మందికి పైగా రేషన్ కార్డులు పొందేందుకు నా ఖర్చుతో కృషి చేశాను. రోడ్లు, డ్రైనేజ్ పనులు పూర్తి చేయడానికి ఎమ్మెల్యే తో కలిసి పనిచేస్తున్నాం. ఇకపై కూడా ప్రజల సమస్యలపై స్పందిస్తాను,” అని చెప్పారు.



# స్టెల్లా మెరీస్ పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి.... సింహారాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బూర్గంపాడు మండలం/మొరంపల్లి బంజర. అక్షరం న్యూస్ /జులై 19:**

బూర్గంపాడు మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో స్టెల్లా మెరిస్ పాఠశాలను బూర్గంపాడు మండల విద్యా అధికారి సందర్శించి విద్యార్థులను ఆయా తరగతుల లీడర్లుగా నియమించారు. స్టెల్లా మెరిస్ పాఠశాల చక్కని వాతావరణంలో విశాలమైన స్థలములో ఉందని విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉన్నారని ప్రిన్సిపాల్ సిస్టర్ సుమలతను కొనియాడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు మనిషి జీవితాన్ని మారుస్తుంది, జ్ఞానాన్ని అందిస్తుంది, ఆర్థిక అభివృద్ధి చెందటానికి సహాయపడుతుంది మరియు సమాజంలో గౌరవం సంపాదించడానికి తోడ్పడుతుంది చదువుకోవడం ద్వారా మనం కొత్త విషయాలను తెలుసుకుంటాం ప్రపంచాన్ని అర్థం చేసుకుంటాం మరియు సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన నైపుణ్యాలను పొందుటయేగాక చదువుకున్న వ్యక్తులు మంచి ఉద్యోగాలు సంపాదించడానికి మరియు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి దోహదపడుతుందని వారు మాట్లాడటం జరిగింది . ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండాలని క్రమశిక్షణ ద్వారా చదువు, వినయం, గౌరవం, మంచి స్థాయిని పొందుతారని వారు తెలియజేశారు, చదువుకోవడం ద్వారా వివిధ సంస్కృతులు సంప్రదాయాలు మరియు చరిత్ర గురించి తెలుసుకోవచ్చు ఇది మరింత సమగ్రమైన అవగాహనకు దారితీస్తుందని వారు తెలియజేశారు. చదువు సమాజంలో గౌరవాన్ని మంచి పేరును గుర్తింపును తీసుకొస్తుందని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని దేశం అభివృద్ధి చెందడానికి చదువుకున్న పౌరులెంతో అవసరమని చదువుకున్న ప్రజలు దేశానికి ఆర్థికంగా సామాజికంగా ఎంతో ఉపయోగపడుతారని చదువు ప్రతి ఒక్కరి జీవితంలో చాలా



ముఖ్యమైనదని వారు తెలియజేశారు.

ఈ సందర్భంగా తమ పాఠశాలను సందర్శించి విద్యార్థులను లీడర్లుగా నియమించి వారికి సలహాలు సూచనలు అందించినందుకు మా యొక్క యజమాన్యాం మరియు అధ్యాపకుల తరపున మండల అధికారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు మా పాఠశాలకు రావటం ఎంతో ఆనందాన్ని కలగజేసిందని వారు పలికిన ప్రతి మాటలో సత్యం ఉందని కొన్ని కొత్త విషయాలను మేము తెలుసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సుమలత గారు తెలియజేశారు.




# వికలాంగులు సదరం సర్టిఫికెట్ కొరకు మీసేవలో స్లాట్ బుక్ చేసుకోవాలి

**– జిల్లాగ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ వసంత**




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) జులై 19:**

వికలాంగులు సదరం సర్టిఫికెట్ కోసం మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత తెలిపారు శనివారం ఆమె మాట్లాడుతూ

ఈనెల 22వ తేదీ దృష్టిలోపం, గుడ్డి, తల సేమియా వికలాంగులు, అలాగే 23వ తేదీన లెప్రసీ, 25వ తేదీన వినికిడి, మూగ, 29వ తేదీన లెప్రసీ, 31వ తేదీన మెంటల్ ఇల్ నెస్, ఇంటలెక్చ్యువల్ లకు గాను కొత్తవి 140 స్లాట్లు ఉండగా రెన్యువల్ 90 స్లాట్ ఉన్నాయని మొత్తంగా 230 ఉన్నాయన్నారు.జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో %ఖణ×ణ% వెబ్సైట్లో కొత్తగా బుక్ చేసిన వారికి ఫోన్లో మెసేజ్ వచ్చిన తేదీలలోనూ, రెన్యువల్ వారు మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకుని రసీదులో ఉన్న ఫోన్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో ఆసుపత్రిలో హాజరు కాగలరని కోరారు. మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీ సేవ రసీదు లతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి రావాలని, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు

# బదిలీ వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) జూలై 19 అక్షరం న్యూస్:**

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా పర్సనల్ విభాగం డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ, జైపూర్ ఎస్.టి.పి.పి. విజిలెన్స్ విభాగానికి బదిలీపై వెళ్తున్న గుర్రం శ్రీహరి ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు శనివారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకితభావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**హుస్నాబాద్/సిద్దిపేట జులై 19(అక్షరం న్యూస్)**

బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ కాజీపేట వారి సౌజన్యంతో హుస్నాబాద్ కు చెందిన సురక్ష హాస్పిటల్ డాక్టర్ ఎల్ ధర్మ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇలాంటి క్యాంపుల ద్వారా పేదలకు ఎంతగానో మేలు చేపడుతుందని నిత్యం కూలి పనులకు వెళ్లే ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు కలుగుతుందని అలాగే ఆరోగ్యాన్ని ముందస్తుగా కాపాడుకునే వీలు ఉంటుంది. అందుకు డాక్టర్ల ద్వారా సలహాలు తీసుకుని సరైన ఆహార పద్ధతులను పాటిస్తూ ఆరోగ్యవంత సమాజాన్ని ఈ సమాజానికి అందించడమే లక్ష్యంగా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న బాలవికాస సేవా సంస్థ ఇలాంటి అవకాశాలను గ్రామ గ్రామాలలో ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఒక వరం లాగా నిలుస్తున్నందుకు వారికి మాలపల్లె గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేస్తూ సురక్ష హాస్పిటల్ డాక్టర్ ఎల్ ధర్మ వైద్య బృందానికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్ పి జ్యోతి. ఏ నిర్మల. టి శ్రీమతి. వైద్య బృందం డాక్టర్ ఎల్ ధర్మ .సతీష్. సౌజన్య. పిన్నం రాజు. నరేష్. సందీప్. దీప. అంజలిలి.హుస్నాబాద్ నియోజకవర్గ స్పోర్ట్స్ కమిటీ ఇన్చార్జ్ వెన్నరాజు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతుగంటి బాలయ్య కాంగ్రెస్ నాయకులు బొమ్మగాని రాజ్ కుమార్. గాజుల చంద్రయ్య. బత్తుల మల్లయ్య, వెన్న శారద. వెన్న రాధా., బత్తులవెంకటస్వామి. బత్తుల కనుకయ్య, నరసయ్యలు గ్రామసులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ బోనాల పండుగ సంబరాలు

**పెద్దపల్లి రూరల్ జూలై 19 అక్షరం న్యూస్‌బీ**

మండలం లోని కాసులపల్లి గ్రామంలో గల ట్రినిటీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ బోనాల పండుగ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోతరాజుల వేషధారణలో బాలురు, అమ్మవారికి నైవేద్యంతో కూడిన బోనాలను బాలికలు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయినీలు తల పైన బోనమును ఎత్తుకొని ఊరేగింపుగా బ్యాండ్ మేళాలతో వెళ్లి తిరిగి పాఠశాలకు వచ్చి అమ్మవారికి కేటాయించిన ప్రత్యేక ప్రదేశంలో పూజలు చేసి టెంకాయ నైవేద్యము సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అడపా బాపురెడ్డి అమ్మవారి శక్తి రూపాలను విశిష్టతను తెలిపి అందరిలో దైవభక్తిని పెంపొందించుకోవాలన్నారు మన పండుగలు సాంప్రదాయాలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ఆచరింప చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి భూదేవి సతీష్ కుమార్ అవినాష్ సమ్మయ్య మౌనిక మంగా గీత మౌనిక శ్యామల, విద్యార్థుల తల్లులు అర్చన,లావణ్య, మంగ, శ్రీ శ్వేత శిల్పా, అనూష విజయవంతం చేశారు



# పిల్లల భవిష్యత్ కోసం మెరుగైన పథకం..
# వాత్సల్యతో వచ్చే లాభాలెన్నో..!



ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు, అవసరాలు సగటు మధ్యతరగతి కుటుంబాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా పిల్లల చదువుల ఖర్చులు తల్లిదండ్రులు ఆలోచిస్తే ఆందోళన చెందుతున్నారు. ఖర్చులు ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్ ఎలా? అని ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భవిష్యత్ అవసరాలకు ఇప్పటి నుంచే పొదుపు చేసుకునే ఓ కొత్త పథకం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల వాళ్లు తమ పిల్లల భవిష్యత్తు కోసం క్రమశిక్షణతో పొదుపు చేయడంలో తరచుగా ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం గత సంవత్సరం వినూత్నమైన ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించింది. ఖాతాదారులకు నెలవారీ పొదుపును అలవాటు చేయడంతో పాటు వారి పిల్లల భవిష్యత్‌ను ఈ పథకం ద్వారా మెరుగుపర్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ పొదుపు-కమ్-పెన్షన్ పథకాన్ని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఆర్‌డీఏ) నియంత్రిస్తుంది. ఈ పథకంలో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయవచ్చు. అలాగే పిల్లలకు 18 ఏళ్లు వచ్చిన తర్వాత విద్య, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించేలా ఈ స్కీమ్‌ను రూపొందించారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ వాత్సల్య (ఎన్‌పీఎస్ వాత్సల్య) అనేది ఒక నెలవారీ కాంట్రిబ్యూటరీ పథకం. ఇది తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు 18 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డబ్బు ఆదా చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు గరిష్ట పరిమితి లేకుండా నెలకు కనీసం రూ. 1,000 పెట్టుబడి పెట్టవచ్చు. ఇది తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన పొదుపు అలవాటును పెంపొందించడానికి సహాయపడుతుంది. ఆ పొదుపు చేసిన సొమ్మును భవిష్యత్తులో వారి విద్య కోసం ఈ డబ్బును ఉపయోగించుకోవచ్చు. మీ పిల్లలకు బిడ్డకు 18 ఏళ్లు వచ్చిన తర్వాత ఆ ఖాతాను సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాగా సులభంగా మార్చుకోవచ్చు. ఈ ప్రక్రియలో భాగంగా 18 ఏళ్లు నిండిన తేదీ నుంచి మూడు నెలల్లోపు కొత్త కేవైసీని పూర్తి చేయాలి. మీరు మీ మైనర్ పిల్లల కోసం సులభంగా, త్వరిత ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను తెరవవచ్చు. అధికారిక ఎన్‌పీఎస్ వెబ్‌సైట్‌కి వెళ్లి, ఎన్‌పీఎస్ వాత్సల్య కోసం మూడు సీఆర్‌ఏలలో ఒకదానిని ఎంచుకోవచ్చు. ప్రోటీన్, కిఫిన్ టెక్, సీఏఎంఎస్ ఎంపికల్లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు. మీరు సీఏఎంఎస్ ట్యాబ్‌పై క్లిక్ చేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభిస్తే కొత్త ట్యాబ్ ఓపెన్ అవుతుంది. ఎన్‌పీఎస్ వాత్సల్య(మైనర్) కింద పేరు, పుట్టిన తేదీ, సంరక్షకుడి పేరు, సంరక్షకుడి పాన్, సంరక్షకుడి పుట్టిన తేదీ, సంరక్షకుడి ఈ-మెయిల్ ఐడీ, సంరక్షకుడి మొబైల్ నంబర్‌తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తి చేయడానికి అన్ని వివరాలను నింపిన తర్వాత దిగువన ఉన్న ఓపెన్ ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతా ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. ఈ ఖాతా మైనర్ పేరుతో తెరుస్తారు. ముఖ్యంగా ఆ వ్యక్తికి 18 ఏళ్లు వచ్చే వరకు వారి సంరక్షకుడి ద్వారా నిర్వహిస్తారు. ఈ ప్రక్రియ అంతటా మైనర్ ఏకైక లబ్ధిదారుడిగా ఉంటారు.





## ఉన్నోడికి.. లేనోడికి ఇదొక్కటే తేడా..
## తెలుసుకోకుంటే మీరెప్పటికీ పేదవారే..



డబ్బు సంపాదించడమెలా అని గూగుల్ లో వెతికితే మొదటి స్థానంలో మనకు కనిపించేది ఈ పుస్తకమే. 2002లో రాబర్ట్ డి. కియోస్కి అనే రచయిత రాసిన ఈ పుస్తకం ఇప్పటి వరకు 46 మిలియన్ కాపీలు అమ్ముడైంది. ప్రపంచవ్యాప్తంగా 109 దేశాలలో 51 వేర్వేరు భాషల్లోకి అనువదించారు. తెలుగులోనూ ఉంది.. ప్రపంచంలో డబ్బున్నవారు మరింత ధనికులుగా పేదవారు నిరుపేదలుగా మారిపోతునే ఉన్నారు. ఏళ్లు గడుస్తున్నా డబ్బు సంపాదించే మార్గాల కోసం మనిషి అన్వేషిస్తూనే ఉన్నాడు. అసలింతకీ డబ్బు సంపాదించడం ఎలా? డబ్బు వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి? అనే విషయాలను రిచ్ డాడ్ పూర్ డాడ్ అనే పుస్తకంలో వివరించారు. మరి అలా అయితే ఈ పుస్తకం చదివిన వారంతా ధనవంతులవుతున్నారా? అని మీకు సందేహం కలగవచ్చు. ఈ పుస్తకంలోని అసలు సారాంశాన్ని గ్రహించగలిగితే డబ్బును తేలికగా సంపాదించడమెలాగో మీకే తెలుస్తుంది. రిచ్ డాడ్ పూర్ డాడ్ లో ఉన్న సీక్రెట్స్ ఏంటో క్లుప్తంగా తెలుసుకోండి.. నిజానికి ఈ పుస్తకం చదివిన వారంతా ధనికులేం అయిపోరు. ఇందులో రచయిత చెప్పాలనుకున్న అసలు సారాంశాన్ని అర్థం చేసుకోగలగాలి. తద్వారా మీకున్న అన్ని ప్రశ్నలకు సమాధానం దానికదే దొరుకుతుంది. ధనవంతులు కావాలంటే డబ్బు సంపాదించాలనే అపోహను ఈ పుస్తకం పటాపంచలు చేస్తుంది. కష్టపడి పనిచేస్తేనే కనకవర్షం కురుస్తుందా అనే సందేహాలను కూడా ఇందులో వివరణ ఉంది. రాబర్ట్ తెలిపిన వివరాల ప్రకారం. మీ ఆర్థిక పరిస్థితి మీ తెలివితేటల మీదనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయం అర్థం చేసుకోలేకపోతే మీరెప్పటికీ పేదవారుగానే ఉండిపోతారు. మధ్యతరగతి వ్యక్తి డబ్బు ఉన్నా మధ్యతరగతి జీవితానికే అంకితమైపోతాడని చెప్తాడు. ఇందులో ధనిక, పేద వర్గాల వ్యక్తుల మనస్తత్వాన్ని వివరించారు. పేద మధ్యతరగతి వారు బాధ్యతలను స్వీకరిస్తారు. తెలివైన వ్యక్తులు మాత్రమే డబ్బును సంపాదించగలరని అంటాడు. అంటే ఎవరైతే కూడబెట్టిన ధనాన్ని పెట్టుబడి రూపంలో ఖర్చు చేయరో వారు ఎప్పటికీ పేదవారిగానే ఉంటారంటాడు. ఉదాహరణకు స్టాక్స్, బాండ్లు, రియల్ ఎస్టేట్ మొదలైన వాటిలో పెట్టుబడి పెట్టి మళ్లీ దాని ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించగలవాడే ఎప్పటికైనా ధనవంతుడు కాగలడని రచయిత చెప్తాడు. ఇలా తన దగ్గరున్న డబ్బును బాధ్యతలు తీర్చుకోవడానికి కాకుండా సరికొత్త పెట్టుబడుల కోసం దారులు వెతికే వాడే తెలివైన వ్యక్తులని పేర్కొంటాడు. కేవలం ఈ పుస్తకాన్ని చదివి దగ్గరుంచుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. దాని గురించిన పరిశోధన చేయాలి. సంక్షిప్తంగా చెప్పాలంటే మీరు ఒక స్టాక్ మీద పెట్టుబడి పెట్టాలనుకుంటే దానిని మీ కంపెనీగా భావించాలి అంటే మీరు ఆ కంపెనీలో పెట్టుబడి పెడితే, మనకు ఎలాంటి వృద్ధి వస్తుంది, కంపెనీ డెవలప్మెంట్ ఎలా ఉండబోతుంది, భవిష్యత్తులో ఆ కంపెనీ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటోంది అనే విషయాలపై రీసర్చ్ చేయాలి. ఈ పరిశోధన చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## దానిమ్మతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!
### కానీ వీళ్లు పొరపాటున కూడా తినకూడదు ఎందుకంటే..?



దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ కొంతమందికి ఇది హాని చేస్తుంది. దానిమ్మ పండు ఎవరు తినకూడదో ఇప్పుడు చూద్దాం. దానిమ్మలో విటమిన్ , మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, ఫైబర్, ప్రోటీన్ వంటి పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. దానిమ్మతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..! కానీ వీళ్లు పొరపాటున కూడా తినకూడదు ఎందుకంటే..? దానిమ్మ రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఎముకల ఆరోగ్యం, రక్త ప్రసరణకు సహాయపడుతుంది. కానీ దానిమ్మ కొంతమందికి దుష్ప్రభావాలను కలిగిస్తుంది. దానిమ్మ తింటే ఎవరికి నష్టం జరుగుతుందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. మీకు అలెర్జీ సమస్యలు ఉంటే దానిమ్మపండు తినకూడదు. దానిమ్మ తినడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. చర్మ సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండు తిన్న తర్వాత చర్మంపై దద్దుర్లు, అలెర్జీ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. తక్కువ రక్తపోటు ఉన్నవారు దానిమ్మను తినకూడదు. దానిమ్మ చల్లదనాన్ని ఇస్తుంది. అదే విధంగా రక్త ప్రసరణను నెమ్మదిస్తుంది. తక్కువ రక్తపోటు కోసం మందులు తీసుకునే వ్యక్తులు దానిమ్మ తినడం వల్ల హాని కలుగుతుంది. ఎందుకంటే అందులోని పదార్థాలు ఔషధంతో ప్రతిస్పందిస్తాయి. అధిక రక్తపోటుధిక రక్తపోటు ఉన్నవారు దానిమ్మ పండు తింటే రక్తపోటు పెరుగుతుంది .కిడ్నీ సమస్యలుకిడ్నీ సమస్యలతో బాధపడే వారు దానిమ్మ పండును తీసుకుంటే మరింత తీవ్రమవుతుంది. థైరాయి డ్జిథైరాయిడ్ సమస్యలు ఉన్నవారు దానిమ్మపండు తింటే హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. మధుమేహంమధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దానిమ్మ తినకూడదు. ముఖ్యంగా షుగర్ ఎక్కువగా ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. దానిమ్మలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచే అవకాశం ఉంది. అజీర్తి అజీర్ణ సమస్యలతో బాధపడేవారు దానిమ్మ పండ్లను తింటే కడుపు ఉబ్బరంతో అసౌకర్యం కలుగుతుంది. దానిమ్మపండులో ఉండే శీతలీకరణ స్వభావం వల్ల జీర్ణక్రియ సరిగా జరగదు.






## కివి పండ్లతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!
### ఈ పండ్లలో ఎన్ని పోషకాలు ఉన్నాయో తెలుసా..?

కివి పండ్లు ప్రపంచవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందిన పోషకాలు అధికంగా ఉండే పండు. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కివి పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కివి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడుతుంది. కివీ పండ్లు జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, కంటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. ఆ ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రోగనిరోధక ప్రతిస్పందనను ప్రేరేపిస్తుంది. ఇది సిఫార్సు చేయబడిన రోజువారీ విటమిన్ సి లో 230 శాతం కలిగి ఉంది. ఈ పండు ప్రతి కొరుకులో రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలతో నిండి ఉంటుంది. కివీలో రక్తపోటును తగ్గించే లక్షణాలను కలిగి ఉంది. ఆరోగ్యకరమైన రక్తపోటును నిర్వహించడానికి సహాయపడటం ద్వారా విటమిన్ సి ని అందించడం ద్వారా కివీఫ్రూట్ స్ట్రోక్, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కివీలో అధిక మొత్తంలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఫైబర్ మలబద్ధకం, అనేక రకాల జీర్ణశయాంతర సమస్యలు, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆస్తమాకు కివి కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొంతమంది ఆస్తమా రోగులలో శ్వాస సంబంధిత లక్షణాలను తగ్గించడంతో సంబంధం కలిగి ఉంది. ఇది ముఖ్యంగా పిల్లలకు వరం.. వారు కివి వినియోగం ద్వారా ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నట్లు కనిపిస్తారు. కంటి ఆరోగ్యం ఇతర ఆరోగ్యకరమైన విటమిన్, కెరోటినాయిడ్స్ కంటి వ్యాధిని నివారించడానికి మొత్తం కంటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడతాయి.

## ఉదయాన్నే ఈ ఆకులను నమిలితే ఎన్ని ప్రయోజనాలు తెలుసా..?

తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. కాలనుగుణంగా వ్యాధులను నయం చేయడానికి తులసిని మించింది.. తులసి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఉదయాన్నే తులసి ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం. తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఈ ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. కాలనుగుణంగా వ్యాధులను నయం చేయడానికి తులసిని మించింది ఏదీ లేదని నిపుణులు చెబుతుంటారు. వర్షాకాలంలో తులసి ఆకులను నమలడం వల్ల శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల అందులోని పోషకాల వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఇది ఆకలిని నియంత్రించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. తులసి ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. తులసిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులు రక్తపోటును తగ్గిస్తాయి. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసి ఆకులను తినడం వల్ల మనసులో ఒత్తిడి తగ్గుతుంది. అలాగే ఆందోళన తగ్గుతుంది. ఈ తులసి ఆకులు దంతాలు, చిగుళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. తులసి ఆకుల రసం లేదా కషాయంతో పుక్కిలిస్తే నోటి దుర్వాసన తగ్గుతుంది.



## ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన కాన్పు...



**మొదటి కాన్పులో ఆపరేషన్ అయిన గర్భిణి మహిళాకి నార్మల్ డెలివరీ చేసిన సిబ్బంది..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ఇల్లందు/ 19 జులై /అక్షరం న్యూస్: కరకగూడెం మండలం మద్దెలగూడెం కి చెందిన చీమల లావణ్య ప్రసవం కోసం పుట్టినిల్లు ఇల్లందు మండలం సుదిమల్ల కి వచ్చి నొప్పులతో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో లో ఈ రోజు ఉదయం పది గంటలకు చేరారు. ఆమెను పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ ప్రియాంక నార్మల్ డెలివరీ చేసి పండంటి మగ బిడ్డ కి పురుడు పోశారు . అయితే మొదటి కాన్పు ఆపరేషన్ కాగా రెండో కాన్పు నార్మల్ డెలివరీ అవడం పట్ల అందుకు వైద్యులు,వైద్య సిబ్బంది చొరవ చూపడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి.సాధారణంగా మొదటి కాన్పు ఆపరేషన్ చేస్తే రెండోవ కాన్పు కూడా ఆపరేషన్ చేస్తారు కానీ ఇల్లందు సిబ్బంది మొదటి కాన్పు ఆపరేషన్ అయినా కూడా రెండో కాన్పు సుఖప్రసవం నార్మల్ డెలివరీ చేసి తమ సత్తా చాటారు. నిబద్ధత తో చొరవ తీసుకుని నార్మల్ డెలివరీ కి కృషి చేసిన డాక్టర్ ప్రియాంక , నర్సింగ్ ఆఫీసర్ అనూష ని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ,( డి సి హెచ్ ఎస్ ) డాక్టర్ రవి బాబు అభినందించారు .

## స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా ఐదు రోజుల కార్యాచరణ పాటించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 19 జూలై /అక్షరం న్యూస్: స్వచ్ఛ సర్వేక్షణ్ %-% 2025 లో భాగంగా గ్రామాల పరిశుభ్రతను పెంపొందించేందుకు ఐదు రోజుల కార్యాచరణను అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమం కింద ప్రతి వారం ఐదు రోజుల కార్యాచరణను పాటించాలని సూచించారు. సోమవారం రోజున బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, వాటి స్థానంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటాలని ఆదేశించారు. మంగళవారం తడి చెత్త%-%పొడి చెత్త వేరు చేయడం వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇక నుంచి ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజుల్లోనే పొడి చెత్తను సేకరించాలని తెలిపారు.

బుధవారం రోజున ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో పనికిరాని వస్తువులను తొలగించడం, నీటి నిల్వలు లేకుండా చూసేలా చర్యలు తీసుకోవడం, నీటి నిలువుదల చోట్ల ఇంకుడు గుంతలు త్రవ్వే పనులు చేయాలని సూచించారు. గురువారం రోజున డ్రైనేజీల శుభ్రత, దోమల నివారణకు మందుల పిచికారీ, కమ్యూనిటీ మరుగుదొడ్ల శుభ్రత చేపట్టాలని చెప్పారు. శుక్రవారం నాడు ప్రతి ఇంటి ఆవరణంలో మరుగుదొడ్ల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఇండ్లలో మరుగుదొడ్ల వాడకం, తడి%-%పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు షెడ్ల నిర్వహణ, మురుగు నీటి ప్రవాహం, పారిశుద్ధ్యం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఐదు రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం మరింత సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

రానున్న బుధవారం లోపు ప్రతి గ్రామపంచాయతీలో మ్యాజిక్ సోక్ పిట్లు పూర్తిగా నిర్మించాలి. అలాగే, పిచ్చి మొక్కల నుండి వచ్చిన వ్యర్థాలతో బయోచార్ తయారు చేసి, దానిని మరుగునీటి శుభ్రత, దోమల నివారణకు ఉపయోగించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ఏబీసీడి డ్రైవ్‌ల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వనమోత్సవ లక్ష్యాలను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## గాలి వానతో కురిసిన భారీ వర్షానికి నేలకు ఒరిగిన చెట్లు



ఓదెల/ పెద్దపల్లి జులై 19(అక్షరం న్యూస్)

శనివారం సాయంత్రం విపరీతంగా గాలి తో కురిసిన వర్షానికి రోడ్డుపై పడ్డ చెట్లు ఓదెల మండలంలోని ఓదెల నుండి హరిపురం వెళ్లే మామిడి తోట పరిసర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం విపరీతమైన గాలి తో కూడిన కురిసిన వర్షం వల్ల చెట్లు విరిగి దారిపై పడ్డాయి వర్షాలు కుడుస్తున్నాయి అనే ఆనందం ఒకపక్క ఇంకొకపక్క దారిపొడుగున చెట్టు పడి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి

# అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం





**• రేడియో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /19 జూలై / అక్షరం న్యూస్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనతో, ప్రజలతో నేరుగా పరస్పర చర్య కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటలకు ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం కేంద్రం ద్వారా అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం అనే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రజలకు లైవ్ ఫోన్ కాల్‌ల ద్వారా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించడంతో, వివిధ మండలాల నుంచి ఎన్నో ప్రశ్నలు, అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు . ప్రజలు ఆరోగ్యం, విద్య, గ్రామీణ రహదారులు, తాగునీటి సమస్యలు, రేషన్ కార్డుల జారీ, పెన్షన్ జాప్యం, వ్యవసాయ సవాళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక అంశాలను ప్రస్తావించారు.

జిల్లా కలెక్టర్ ప్రతి అంశాన్ని ఆసక్తిగా వినడంతోపాటు, సమస్యలపై తక్షణ స్పందన ఇచ్చారు. కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖలకు తక్షణం సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరి అభిప్రాయం ఎంతో విలువైనది. ప్రజల అభ్యర్థనలు, సమస్యలు పాలనకు మార్గదర్శకంగా పనిచేస్తాయి అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడే ఈ తరహా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాం అని తెలిపారు.అలాగే, వ్యవసాయం వ్యర్థం కాదని, అది జీవనాధారం అని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత అందరూ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా ఉన్న భూములను సద్వినియోగం చేసుకుంటూ ఆయిల్ ఫామ్, మునగ సాగు, చేపల పెంపకం వంటి ఆధునిక వ్యవసాయ మోడళ్ల ద్వారా యువత ఆర్థికంగా ఎదగాలి అన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియజేస్తూ, ప్రతి పౌరుడు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యుడిగా ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ హెడ్ కోలిపాక శంకర్ రావు,సిబ్బంది ప్రభాకర్, ఆనంద్,సుమన్,కోటేశ్వర రావు, కట్ట రామకృష్ణ,శ్రీనివాస్ మరియు మహిళా రేడియో జాకీ లు పాల్గొన్నారు







## పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ 19 జూలై/ అక్షరం న్యూస్: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ ఆర్. సతీష్ కుమార్,పాల్వంచ సీఐ సతీష్,అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు. సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.



# ఎన్ టి పి సి విశ్వభారతిలో బోనాల సందడి







జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ బోనాల పండుగను పురస్కరించుకొని విశ్వభారతి విద్యాసంస్థల్లో ఈరోజు బోనాల పండుగ సెలబ్రేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చేత బోనాలు తీసుకొని ఊరేగింపుగా పాఠశాలలో నెలకొల్పి అమ్మవారికి పూజలు చేసి బోనాల జాతరను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా వచ్చినటువంటి పండుగలు అన్నీ కూడా ప్రకృతిపూజించడానికి మన తెలంగాణ సంప్రదాయాన్ని గౌరవించడానికి ఈ పండుగలు మనం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ తెలంగాణ అంతటా కూడా ఈ సందర్భంగా బోనాల జాతరను చేసుకుంటారని బోనాల జాతర గురించి దాని ప్రత్యేకతల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థునిలు సంప్రదాయ దుస్తుల్లో, విద్యార్థులు పోతురాజుల దృశ్యంలతో నృత్యాలు చేస్తూ బోనాలకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



# ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?

- పదేళ్లు దోపిడీ చేసిన వారికి మాట్లాడే హక్కు లేదు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

హనుమకొండ,జూలై19(అక్షరం న్యూస్

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అవినీతిలో కూరుకు పోయి, ఆర్థిక అవతవకలకు పాల్పడిన వారు అదేపనిగా ప్రభుత్వంపైనా, సిఎం రేవంత్‌పైనా విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కెటిఆర్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధిచెబుతామని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తదితరులు రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు . తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీమంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు- పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాంహోస్‌లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు. ఇకముందు విమర్శించే ముందు మాటలు జాగ్రత్తగా రావాలని అన్నారు.

# మోడీ ఛరిష్మాతోనే బిజెపికి మహర్దశ

- 2047 వరకు మోడీయే ప్రధానిగా ఉండాలి
- బిజెపి ఎంపి నిశికాంత్ దూబే ప్రకటన



న్యూఢిల్లీ,జూలై19అక్షరం న్యూస్

ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మాతోనే బిజెపికి ప్రజలు ఓట్లు- వేస్తున్నారని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత బిజెపి ముఖ చిత్రం మారిపోయిందని ప్రశంసించారు. వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికలలో, అనేక రాష్ట్రాల్లో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తోందని కొనియాడారు. బిజెపిలో మోడీ లేకుంటే లోక్ సభ ఎన్నికలలో 150 సీట్లు గెలుచుకోవడం కష్టం అని దూబే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి లేని రాష్ట్రాలలో కూడా ఈ రోజు పాలన కొనసాగడానికి కారణం మోడీనేనని మెచ్చుకున్నారు. 75 ఏళ్ల తరువాత బిజెపి నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై నిశికాంత్ స్పందించారు. మోడీ శరీరం సహకరించినంతవరకు, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే.. మోడీ లక్ష్యమని గుర్తు చేశారు. ఆ లక్ష్యం చేరేవరకు మోడీ అవసరం భారత్ కు ఉందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదల్లో ఎక్కువ మందికి బిజెపిపై నమ్మకం ఏర్పడిందని, తమ పార్టీ నచ్చినవాళ్లు కూడా ఉన్నారని, అందరికీ నచ్చాలని ఏమీ లేదన్నారు. మోడీ లేకపోతే బిజెపి బలంగా ఉండేది కాదని తాను కార్యకర్తగా నమ్ముతున్నానని దూబే కుండబద్దలు కొట్టారు.

# మాయమవుతున్న మానవ విలువలు !

హైదరాబాద్,జూలై19(అక్షరం న్యూస్



మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అ÷-యాచారం చేసి చంపేస్తు న్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచా రంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లి హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయి తీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్తాయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

# వృధా వస్తువులతో సంపద సృష్టించవచ్చు.. డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి







జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్





వృధా వస్తువులతో సంపద సృష్టించవచ్చని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఎల్ బి నగర్ లో స్వశక్తి మహిళలు తయారు చేసి ప్రదర్శనకు ఉంచిన వేస్ట్ టు ఆర్ట్ వస్తువులను ఆయన పరిశీలించారు. పాత దుస్తులతో కళాత్మక వస్తువులను తయారు చేసిన స్వశక్తి మహిళలను అభినందించారు.వృధా అనుకొని పడేసే వాటితో సృజనాత్మకతో ఆలోచించి కళాత్మక వస్తువులు రూపొందించవచ్చని అన్నారు. అంతముందు దుర్గా నగర్ అమృత్ పార్క్ సందర్శించారు. పార్కు ఆవరణ అంతా శుభ్రం చేయించారు. జనగామ లో పరిసరాల పరిశుభ్రత , తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై స్థానికులకు అవగాహన కల్పించారు.అలాగే నగరంలో అక్కడక్కడ ఉన్న నిరాశ్రయులు, యాచకులను గుర్తించి నైట్ షెల్టర్ కు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మెప్మా టి ఎం సి మౌనిక, సి ఓ శ్వేత , శమంత , ఊర్మిళ, ప్రియదర్శిని, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ ,వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్ లు, సానిటరీ జవాన్లు, మెప్మా ఆర్ పి లు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## ట్రైలర్ చూస్తే..ట్రోల్స్ చేసేవాళ్లు ఔట్

**విశ్వంభరపై దర్శకుడు వశిష్ట**



మెగాస్టార్ చిరంజీవి హీరోగా, త్రిష హీరోయిన్ గా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 2023 దసరా సందర్భంగా విడుదలైన గ్లింప్స్‌కు మిక్స్‌డ్ స్పందన రాగా, కొన్ని ట్రోల్స్ కూడా వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి, అదే గ్లింప్స్‌ను టార్గెట్ చేసిన ట్రోల్స్‌కి గట్టి సమాధానం ఇవ్వబోతున్నాడట దర్శకుడు వశిష్ఠ. తాజా ఇంటర్వ్యూలో వశిష్ఠ మాట్లాడుతూ.. గతంలో ట్రోల్స్ ఎలా వచ్చాయో తెలుసు. కానీ ఈసారి ట్రైలర్ చూస్తే ట్రోల్స్ చేసిన వాళ్లే మెచ్చుకుం టారు. సినిమా ఫీల్, గ్రాండియర్, కాన్సెప్ట్ అన్నీ కలిపి చూపించబోతు న్నాం అని చెప్పారు. అయితే మొదటి నుంచి కూడా విశ్వంభర.. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' తరహాలో ఉంటుందని వార్తలు వచ్చాయి. దీంతో వశిష్ఠ ఈ వార్త పై కూడా స్పందించారు.. 'మనకు మొత్తం 14 లోకాలు ఉంటాయి. కింద 7 ఉండగా.. పైన 7 ఉంటాయి. స్వర్గం, పాతాళం, యమలోకం.. ఇలా వీటన్నింటికీ మెయిన్ లోకం సత్యలోకం.. అదే బ్రహ్మ లోకం. ఇప్పటివరకు చాలామంది డైరెక్టర్స్ తమకు నచ్చిన పద్ధతిలో నచ్చిన లోకాన్ని చూపించారు. కానీ నేను ఇప్పుడు సత్యలోకానికి చూపించబోతున్నాను. విశ్వం మొత్తాన్ని భరించేదే విశ్వంభర. అక్కడ ఉన్న హీరోయిన్ కోసం హీరో 14 లోకాలు దాటి వెళ్తాడు. ఆ సత్యలోకం నుంచి హీరోయిన్‌ను హీరో ఎలా కిందకు తీసుకొచ్చాడు అనేది కథ' అని చెప్పుకొచ్చాడు. ప్రజంట్ ఈ వార్త కూడా వైరల్ అవుతుంది.

## అన్నదమ్ముల అనుబంధం

## అన్నంటే మా అన్నే..ఆనంద్ దేవరకొండ



విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' .ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు– విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టు–వులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలని అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లయింట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుందని అన్నారు. దీంతో 'కింగ్డమ్'పై అంచనాలు నెలకొన్నాయి.


## షారూఖ్ ఖాన్‌కు గాయం..అమెరికా పయనం



బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ గాయపడినట్లు వార్తలు వస్తున్నా యి. ఆయన హీరోగా తెరకెక్కుతోన్న 'కింగ్' షూటింగ్‌లో ప్రమాదం జరిగినట్లు– తెలుస్తోంది. గాయానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు. అయితే, అత్యవసర చికిత్స నిమిత్తం షారుక్ అతని బృందం అమెరికా వెళ్లినట్లు– ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా స్టంట్ చేస్తుండగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని వర్గాలు తెలిపాయి. దీంతో ప్రస్తుతం జరుగుతోన్న 'కింగ్' షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు– కూడా వార్తలు వైరల్ అవుతున్నాయి. షారుక్ ఖాన్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కింగ్'. యాక్షన్ కథా నేపథ్యంలో ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ ఆనంద్ రూపొందిస్తున్నారు. ఇందులో సుహానాకు తల్లి పాత్రలో రాణీ ముఖర్జీ కనిపించనున్నట్లు– సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు– చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

### హరిహర వీరమల్లుపై నిర్మత ఎంఎం రత్నం




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.

# రామయాణంలో పనిచేయడం గర్వంగా ఉంది




హన్స్ జిమ్మర్‌తో కలిసి సంగీతం అందిస్తున్న రహమాన్




నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్టర్న్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.

## నటుడు ఫిష్ వెంకటేశ్ కన్నుమూత

టాలీవుడ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ టాలీవుడ్ నటుడు, కమెడియన్ ఫిష్ వెంకట్(53) కన్నుమూశారు. కొద్ది రోజుల క్రితమే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన ఆయన కోలుకోలేక తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరారు. ఆయన మరణవార్త విన్న సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఫిష్ వెంకట్ చికిత్సకు ఆర్థికసాయం అందించారు. తెలుగులో పలు చిత్రాల్లో ఫిష్ వెంకట్ నటించారు. తెలుగు సినిమాల్లో విలన్ అంటే కొందరు గుర్తొస్తారు.. అలాంటి వారిలో ఫిష్ వెంకట్ ఒకరు. మెయిన్ విలన్ పక్కన ఉండే పాత్రలో బోలెడన్ని మూవీస్ చేశారు.

## మరో రికార్డుపై రూట్ గురి!




ఇంగ్లాండ్ వెటరన్ బ్యాటర్ జో రూట్ మరో అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఈనెల 23 నుంచి జరిగే నాలుగో టెస్టులోనే ఈ మైలురాయిని అందుకోవాలని అతని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రూట్ ఐదో స్తానంలో ఉన్నాడు. తను ఇప్పటివరకు 156 టెస్టుల్లో 285 ఇన్నింగ్స్ ఆడి 13,259 పరుగులు చేశాడు. మరో 120 పరుగులు చేస్తే, ఈ జాబితాలో ఏకంగా తను రెండో స్థానానికి ఎగబాకుతాడు. ఈక్రమంలో మాంచెస్టర్ టెస్టులోనే తను ఈ ఘనత సాధించాలని కోరుకుంటున్నాడు. ఇక ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ సిరీస్ లో ఇప్పటి వరకు 258 పరుగులు చేసిన రూట్.. ఎనిమిదో స్తానంలో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ ఉన్నాయి. నాలుగో టెస్టు వేదికైన మాంచెస్టర్ లో రూట్ కి తిరుగులేని రికార్డు ఉంది. ఈ వేదికపై అత్యధిక టెస్టు పరుగులు చేసిన బ్యాటర్ గా రికార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకు 11 టెస్టులాడిన రూట్.. 19 ఇన్నింగ్స్ ల్లో 978 పరుగులు చేశాడు. సగటు 65.20 కావడం విశేషం. ఇందులో ఒక సెంచరీ, ఏడు ఫిఫ్టీలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 254 కావడం విశేషం. ఇక అత్యధిక పరుగులు చేసిన జాబితాలో భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ టాప్ ప్లేస్ లో నిలిచాడు. తను 200 టెస్టులలో 329 ఇన్నింగ్స్ ఆడి 15, 921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 ఫిఫ్టీలు ఉన్నాయి. సగటు 53.78 కాగా, అత్యధిక స్కోరు 248 నాటౌట్.ఇక లీడింగ్ రన్ స్కోరర్స్ లో రూట్ కంటే ముందు.. నాలుగో స్థానంలో భారత మాజీ కోచ్, దిగ్గజం రాహుల్ ద్రవిడ్ ఉన్నాడు. తను 164 టెస్టుల్లో 13, 288 పరుగులు చేశాడు. అతని తర్వాత మూడో స్థానంలో జాక్వస్ కలిస్ (166 టెస్టుల్లో 13,289 పరుగులు),రెండో స్థానంలో ఆస్ట్రేలియన్ గ్రేట్ రికీ పాంటింగ్ (168 టెస్టుల్లో 13,378 పరుగులు) ఉన్నాడు. తొలుత 31 పరుగులు చేస్తే కలిస్ ను రూట్ దాటేస్తాడు. ఆ తర్వాత మరో 90 పరుగులు చేస్తే పాంటింగ్ ను కూడా రూట్ దాటేయగలడు. అప్పుడు లీడింగ్ రన్ స్కోరర్ లిస్టులో రూట్ రెండో స్తానానికి ఎగబాకుతాడు. అన్నీ అనుకున్నట్లు జరిగి, మాంచెస్టర్ టెస్టులోనే ఈ ఘనత సాధించాలని రూట్ అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రూట్ టెస్టు కెరీర్ విషయానికొస్తే ఇప్పటివరకు 156 టెస్టులాడిన ఈ ఇంగ్లీష్ బ్యాటర్.. 285 ఇన్నింగ్స్ లో 13,259 పరుగులు సాధించాడు. ఇందులో 37 సెంచరీలు, 66 ఫిఫ్టీలు ఉన్నాయి. సగటు 50.80 కాగా, అత్యధిక స్కోరు 262 కావడం విశేషం.

## 21న శిల్పకళావేదికలో అతిరథమహారథుల మధ్య హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ వేడుకలు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు పార్ట్ 1జూలై 24న థియేటర్లలో విడుదలకు సిద్ధం అయ్యింది. పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో జ్యోతి క్రిష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ప్రతిష్టాత్మక చిత్రం ఈ సినిమా విడుదలకు ఎట్టకేలకు సమయం దగ్గరపడింది. ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని జూలై 24న తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు చిత్ర బృందం.ఇక సినిమాపై ఉన్న హైప్ నేపథ్యంలో.. నిర్మాత ఏఎం రత్నం ఒక పెద్ద సర్ప్రైజ్ ప్రకటించారు. జూలై 23 రాత్రి 9:30 గంటలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రీమియర్ షోలు నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నట్టు- తెలిపారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల అనుమతులు, అలాగే టికెట్ ధరల పెంపు కోసం కూడా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సినిమా విడుదలకు ముందు జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా జరగనుందని తెలిపారు. అంతేకాకుండా ఈ వేడుకకు ఎస్ఎస్ రాజమౌళి, త్రివిక్రమ్ శ్రీనివాస్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అలాగే మరికొందరు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అభిమానులు, పరిశ్రమలో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఈవెంట్ సినిమాపై హైప్‌ను మరింత పెంచనుందని ఆయన అన్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్‌తో పాటు- నిధి అగర్వాల్, బాబీ డోయల్, సత్యరాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ. దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్రానికి సంగీతాన్ని ఎమ్.ఎమ్. కీరవాణి అందించారు. ఈ సినిమాతో పవన్ కల్యాణ్ మళ్లీ తెరపై దర్శనమివ్వబోతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరింది. ప్రీమియర్ షోలు, స్టార్ ఈవెంట్లు- లాంటి కార్యక్రమాలు అన్నీ కలసి హరిహర వీరమల్లు సినిమా కోసం ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేస్తున్నాయి.

## మెగా 157 షూట్ పార్ట్ లీక్

**ఇలాంటి వాటిపై చర్యలు తప్పవని టీమ్ హెచ్చరిక**



మెగాస్టార్ చిరంజీవి - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందు తున్న 'మెగా 157' సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. చిరంజీవి సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తోంది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన అధికారిక అప్డేట్లు- ఏవీ బయటకు రాకపోయినా, అభిమానులలో మాత్రం ఉత్కంఠ ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటివరకు షూటింగ్ వివరాలు బయటకు రాకుండా బాగా జాగ్రత్తలు తీసుకుంటున్న బృందానికి.. ఒక చేదు అనుభవం ఎదురైంది. ప్రస్తుతం కేరళలో జరుగుతున్న షెడ్యూల్‌లో చిరంజీవి - నయనతారపై కీలక సన్నివేశాలు, ఒక పాట చిత్రీకరిస్తుండగా, అందులో భాగంగా ఓ వీడియో లీక్ అయింది. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని గమనించిన చిత్రబృందం తాజాగా అధికారికంగా స్పందించింది.. అలాంటి లీక్‌లను పంచుకోవద్దని .. అభిమానులు మేకర్స్ నుండి వచ్చే అధికారిక అప్డేట్ కోసం ఓపికగా ఉండాలని, లీక్‌డ్ కంటెంట్‌ను షేర్ చేయకుండా సహకరించాలని బృందం విజ్ఞప్తి చేస్తోంది. 'ఇలా సెట్స్ లోపల తీసిన ఫోటోలు, వీడియోలు బయటకు రావడం వల్ల సినిమా మీద నెగిటివ్ ఎఫెక్ట్ పడుతుంది. పైగా ఇది కేవలం లీక్ కాదు, కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కూడా. ఇలా ఎవరు చేస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ సినిమా జాగ్రత్తగా, ప్రేమతో, ఎంతో కష్టపడి చేస్తున్నారు. అందుకే ఫ్యాన్స్‌కి, మీడియా వేదికలకి ఒకే అభ్యర్థన, మాకు తోడుగా ఉండండి. అధికారిక సమాచారం రాగానే మేమే మీతో పంచుకుంటాం. మనమంతా కలసి ఈ ప్రాజెక్ట్‌ను అందంగా, బాగుపడేలా చూసుకుందాం. ఎలాంటి లీక్‌లు లేకుండా మనం సమర్థంగా ముందుకు సాగుదాం. మీ ప్రేమ, సహకారం కోసం ధన్యవాదాలు' అంటూ నోట్ విడుదల చేశారు. ఈ వార్త వైరల్ అవుతుంది.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో 'జాతీయ క్రీడా పాలన బిల్లు

**పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు**

సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న జాతీయ క్రీడా పాలన బిల్లు, భారత్? క్రీడా రంగంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్? రిజిజు అన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన బిల్లుగా అభివర్ణించారు.'ఇప్పుడు ఈ బిల్లు ఆమోదం సజావుగా జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంకా రెండు అంశాలు ఉన్నాయి. ఖేలో భారత్ నీతి, యాంటీ డోపింగ్ సవరణ బిల్లు. ఈ రెండు బిల్లులతో కలిపి పార్లమెంట్?లో చర్చించనున్నాం. సభ్యులంతా కచ్చితంగా చరుకుగా పాల్గొంటారని అనుకుంటున్నా. కొత్త బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దేశంలో ఒక కొత్త క్రీడా సంస్కృతికి నాంది పలుకుతుంది. ఇప్పటికే ఖేలో ఇండియా కార్యక్రమం క్రీడలపై అవగాహనను పెంచింది' అని కిరణ్ రిజిజు అన్నారు. 2019 నుంచి 2021 వరకు రెండు సంవత్సరాలు పాటు కిరెణ్ రిజిజు కేంద్ర క్రీడల మంత్రిగా ఉన్నారు. ఇక ఈ బిల్లు జాతీయ క్రీడా సమాఖ్యలు,



ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్?లో సుపరిపాలన కోసం స్పష్టమైన చట్రాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఎన్?ఎస్?ఎఫ్?లు గుర్తింపు ఇవ్వడం, నిధులు మంజారు చేయడం వంటి అంశాలు ఈ బిల్లులో ఉంటాయి. అంతేకాకుకండా క్రీడా నిర్వహణదారుల కోసం రెగ్యులేటరీ బోర్డును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. పరిపాలనా, ఆర్థిక, నైతిక ప్రమాణాల అమలును ఈ నియంత్రణ బోర్డు పర్యవేక్షించనుంది. ఈ బిల్లులో భాగంగా నియంత్రణ బోర్డుతో పాటు నైతిక, వివాద పరిష్కార సంఘాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇవి పరిపాలనలో పాదర్శకతను తీసుకురావడమే కాకుండా, క్రీడాకారులు, నిర్వాహకుల మధ్య ఎన్నికలు, ఎంపికలు వంటి అంశాలపై తలెత్తే వివాదలను తగ్గించనున్నాయి. అయితే ఈ బిల్లును ఇండియన్ ఒలింపిక్ ఆసోసియేషన్ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసింది. ఎన్?ఎస్?ఎఫ్?లకు నోడల్ బాడీగా నియంత్రణ బోర్డు ఏర్పడితే తమ హోదాను దెబ్బతీస్తుందని భావిస్తోంది. ప్రభుత్వ జోక్యం కోసం భారత్?పై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సస్పెండ్ చేసే ప్రమాదం ఉందని ఐఓఏ ప్రస్తుత అధ్యక్షురాలు పీటీ ఉషా సూచించారు. అయితే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సంప్రదింపులు జరిపిన తర్వాతే బిల్లును రూపొందించినట్లు కేంద్రం తెలిపింది. 2036లో ? ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్ బిడ్? వేయాలని చూస్తున్న నేపథ్యంలో ఐఓసీ ఉండటం చాలా కీలకమని కేంద్రం భావిస్తోంది.

## మాంచెస్టర్‌లో చెత్త రికార్డును టీమిండియా చెరివేస్తుందా?

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో ప్రస్తుతానికి ఆథిత్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో నాల్గవ మ్యాచ్ జూలై 23 న ప్రారంభమవుతుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుకు ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్, కెప్టెన్ బెన్ స్టోక్స్ నుంచి ఇబ్బందులు ఎదురు కానున్నాయి. అతడు ఈ స్టేడియంలో అటు బంతితో పాటు బ్యాట్‌తో కూడా అద్భుతంగా రాణించాడు. మాంచెస్టర్ వేదికగా బెన్ స్టోక్స్ ఆడిన కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు సాధించాడు.ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లలో స్టోక్స్ ఒకడు. బెన్ స్టోక్స్ ఇప్పటివరకు భారత్‌తో జరిగిన సిరీస్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడకపోయినా, తన బౌలింగ్‌తో టీమిండియా బ్యాటర్లను చాలా ఇబ్బంది పెట్టాడు. సిరీస్ లో భారత్‌కు కీలకమైన మాంచెస్టర్ టెస్టులో స్టోక్స్ తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఇది అతడికి అచ్చొచ్చిన మైదానం. మాంచెస్టర్ వేదికగా ఆడిన టెస్టుల్లో బ్యాట్, బంతితో మెరుగ్గా రాణించి రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు.మాంచెస్టర్ మైదానంలో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మొత్తం 8 మ్యాచ్‌లు ఆడాడు. స్టోక్స్ 579 పరుగులు చేశాడు. మాంచెస్టర్‌లో అతడు దాదాపు 54 సగటుతో పరుగులు సాధించాడు. 2 మైదానంలో బెన్ స్టోక్స్ రెండు శతకాలు, మూడు అర్ధ సెంచరీలు చేయడంతో భారత జట్టుకు మరో ప్లేయర్ నుంచి వచ్చే టెస్టులో ఇబ్బందులు తలెత్తనున్నాయి. బౌలింగ్ లో ఇక్కడ తక్కువ వికెట్లు తీసినా నిలకడగా బౌలింగ్ చేస్తూ బ్యాటర్లను కట్టడి చేయగలగే సత్తా ఉంది. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన స్టోక్స్ మాంచెస్టర్‌లో బ్యాట్, బాల్ రెండింటితోనూ టీమిండియాకు ప్రమాదకారిగా మారే అవకాశం ఉందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు భావిస్తున్నారు.భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు జరగగా... సిరీస్‌లో ఆతిథ్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. నాల్గవ మ్యాచ్ జులై 23న మాంచెస్టర్‌లో జరగనుంది.


## ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని భారత్ నిర్ణయం?

మరికొద్ది నెలల్లో జరగబోయే ఆసియా కప్‌పై ఉత్కంఠ నెలకొంది. జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యతిరేకంగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బంగ్లాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితులు, ఆ దేశంతో భారత్ సంబంధాలు అంతత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఏసీసీ సమావేశం వేదికను మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఏసీసీ సమావేశ వేదికను ఢాకా నుంచి మార్చకపోతే ఆ మీటింగ్‌లో ఆమోదించిన ఏ తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తామని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆసియా కప్ జరగడంపై సందిగ్ధం నెలకొంది.బంగ్లాదేశ్‌లోని ఢాకాలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం జులై 24 న జరగనుంది. అక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ హాజరుకామని ఇదివరకే భారత్ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో భారత్ వన్డే, టీ20 సిరీస్‌లను బీసీసీఐ వాయిదా వేసింది. 2026 సెప్టెంబర్ నాటికి పోస్ట్‌పోన్ చేసింది. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కానీ బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కాగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్?కి పాకిస్థాన్? క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆ దేశ మంత్రి మొహ్సిన్ నఖ్వీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ ఏసీసీ సమావేశం విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకురావడానికి మొహ్సిన్ నఖ్వీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఏసీసీ వేదికను మార్చమని బీసీసీఐ కోరిందని, ఇంకా ఆయన స్పందన రాలేదని సమాచారం."ఏసీసీ సమావేశ వేదిక ఢాకా నుంచి మారితేనే ఆసియా కప్ జరుగుతుంది. ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సమావేశం కోసం భారత్‌పై అనవసరమైన ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వేదికను మార్చమని ఇప్పటికే కోరాం. కానీ ఎటువంటి స్పందన రాలేదు.



మొహ్సిన్ నఖ్వీ ఢాకాలో సమావేశాన్ని కొనసాగిస్తే అందులో తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా బీసీసీఐ బహిష్కరిస్తుంది" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌కు దక్కాయి. ఏసీసీ ఇంకా టోర్నమెంట్ షెడ్యూల్ లేదా వేదికను ప్రకటించలేదు. 2023లో పాక్‌లో ఆసియా కప్ ఆడేందుకు భారత్ వెళ్లలేదు. అప్పుడు భారత్ ఆడే మ్యాచ్‌లు తటస్థ వేదికైన శ్రీలంకలో జరిగాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ కూడా తటస్థ వేదికైన దుబాయ్‌లో జరిగింది.పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు స్పష్టం చేశాయి. ఇక, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వచ్చాయి.ఈ క్రమంలో ఈ వార్తలపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వివరణ ఇచ్చారు. ఈ ఊహాగానాలను ఖండించారు. ఆసియా కప్, ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయించినట్లు కొన్ని వార్తా నివేదికలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఏసీసీ ఈవెంట్‌లకు సంబంధించి బీసీసీఐ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ వార్తా కథనాలను ఊహాజనితమైనవిగా కొట్టిపారేశారు.

## విల్ జాక్స్ మెరుపు శతకం



వైటాలిటీ టీ20 బ్లాస్ట్ 2025 లో సర్రే వర్సెస్ ససెక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సర్రే బ్యాటర్ విల్ జాక్స్ మెరుపు శతకంతో పాటు రెండు కీలక వికెట్లు పడగొట్టి తన ఆల్ రౌండర్ ప్రతిభను ప్రదర్శించాడు. అతని అద్భుతమైన ప్రదర్శనతో సర్రే జట్టు 7 పరుగుల తేడాతో విజయం సాధించి, సౌత్ గ్రూప్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, సర్రే టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన విల్ జాక్స్ ఆరంభం నుంచే ససెక్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 59 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు సాధించి, తన టీ20 కెరీర్‌లో ఐదో శతకాన్ని నమోదు చేసుకున్నాడు. అతనితో పాటు జాసన్ రాయ్ 35 పరుగులు, ర్యాన్ పటేల్ 30 పరుగులు చేయడంతో సరే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోరును సాధించింది. అనంతరం 205 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన ససెక్స్‌కు ఓపెనర్లు డేనియల్ హ్యూస్ (75 పరుగులు), టామ్ క్లార్క్ (41 పరుగులు) శుభారంభం అందించారు. అయితే, మిడిల్ ఓవర్లలో సరే బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ససెక్స్ రన్ రేట్ తగ్గింది. కీలక సమయంలో విల్ జాక్స్ బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి ససెక్స్‌ను దెబ్బతీశాడు. సామ్ కరణ్ కూడా 4 వికెట్లతో అదరగొట్టాడు. చివరి వరకు పోరాడినప్పటికీ, ససెక్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ విజయం సర్రే జట్టుకు చాలా ముఖ్యమైనది. ఈ మ్యాచ్‌తో సర్రే ఇప్పుడు 2025లో 504 పరుగులతో 50.40 సగటు, 164.70 స్ట్రైక్ రేట్‌తో అత్యంత ప్రభావవంతమైన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా, అతని చివరి ఐదు మ్యాచ్‌లలో స్కోర్లు 100, 52, 57, 31, 57 గా నమోదు కావడం అతని అద్భుతమైన ఫామ్‌కు నిదర్శనం. విల్ జాక్స్ ఈ సీజన్‌లో ప్రదర్శిస్తున్న ఈ ఆల్ రౌండర్ ప్రదర్శన, రాబోయే ఐపీఎల్ 2026 వేలంలో అతనికి మంచి ధర పలకడానికి దోహదపడుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సర్రే జట్టు ఈ విజయం ద్వారా సౌత్ గ్రూప్‌లో 11 విజయాలు, కేవలం 3 ఓటములతో అగ్రస్థానానికి చేరుకొని నాకౌట్ దశకు చేరుకుంది. విల్ జాక్స్ ప్రదర్శన అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609